




# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 20-05-2023 | సంపుటి : 04 | సంచిక : 230 | పేజీలు : 4 | వెల : రూ 3-00

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు



విజయవాడ,మే19 : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు, సంక్షేమానికి సారథులు వాలంటీర్లని సీఎం జగన్ అభిప్రాయ పడ్డారు. 2019లో అధికారంలోకి రాగానే నవరత్నాల ఫిలాసఫీ, ప్రభుత్వం నచ్చి స్వచ్ఛందంగా సేవ చేసేందుకు వచ్చిన సైన్యమే 2లక్షల 66 వేల మంది వాలంటీర్లని అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని జగన్ ప్రారంభించారు. పేదలకు మంచి చేయాలని తాపత్ర యంతో 25 సంక్షేమ పథకాలకు లబ్దిదారు లను ఎంపిక చేసే విషయ ంలో అర్హత మాత్రమే ప్రమాణికంగా లంచాలు లేకుండా అడుగులు వేస్తున్న సైన్యమన్నారు. జగన్ పెట్టుకున్న నమ్మకం వాలంటీర్లేన న్నారు. దేశంలో ఎక్కడ చూసినా

## సంక్షేమానికి సారథులు వాలంటీర్లు
## వాలంటీర్లకు వందనం కార్యక్రమంల సిఎం జగన్




గతంలో చూడని విధంగా రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకానికి సంక్షేమ సారథులు, వారధులు వాలంటీర్లేన న్నారు. ఇవాళ తీసుకొస్తున్న మార్పులకు సాక్ష్యాలు కూడా వాలంటీర్లేనన్నారు. దాదాపు 90 శాతం గడపలకు వెళ్లి సంక్షేమాలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న వ్యవస్థ కూడా అదే అన్నారు. ఇప్పుడు ఇస్తున్న పథకాలు గత ప్రభుత్వంలో ఎప్పుడైనా చూశారా అని అడిగే నైతికత మీదే అని చెప్పారు. గతంలో జన్మభూమి అరాచకాలు చూశారని... అలాంటి అరచకాలు లేకుండా వాటి స్థానంలో తీసుకొచ్చి న తులసి మొక్కలాంటి వ్యవస్థే ఈ వాలంటీర్ వ్యవస్థ అన్నారు. దీని పని తీరును వివరించే నైతికత కూడా వాటంటీర్లకే ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ నిజాలు చెప్పే బాధ్యత వాలంటీర్లకే ఉందన్నారు జగన్. అమలు చేస్తున్న పథకాన్ని తీసుకున్నా వాలంటర్ల చేతుల మీదుగానే ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. 25 రకాల పథకాలకు బ్రాండ్ అంబాజిడర్‌లుగా ప్రతి ఇంటికి వెళు తున్నార న్నారు. 3 లక్షల రూపాయలు ప్రతి ఇంటికి చేర్చిన ఘనత వాలంటీర్లదేనన్నారు. ఇవి ఓర్వలేక... ఏ మంచి చేసిన చరిత్ర లేని వారు ఎన్నెన్ని అబద్దాలు చెబుతున్నారని చంద్రబాబుపై విమర్శలు చేశారు. పని గట్టుకొని ఎలా దుష్ప్రచారం చేస్తున్నారో చూస్తున్నామని అన్నారు. ఇలాంటి అన్యాయమైన రాజకీయాల మధ్య నిల్చొని ఉన్నామని తెలిపారు. పేదల ప్రభుత్వంపై గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తూ... నిందలు వేస్తే 5 కోట్ల ప్రజల ప్రతి గడపకు వెళ్లి నిజాలు చెప్పే సత్య సారథులు



వాలంటీర్లేనన్నారు. మంచి చేశాం కాబట్టి ప్రతి గడపకు వెళ్లి వారితో మాట్లాడి మంచి జరిగిందా లేదని నీతిగా అడిగే నైతికత ఉందని అది మీ వల్లే సాధ్యమైందన్నారు.. ప్రభుత్వ ఫిలాసిపీకి ప్రతిరూపం మీరేనన్నారు. ఈ ప్రభుత్వంలో మీరు చేస్తున్నది సేవ మాత్రమేన న్నారు. ఇది ప్రభుత్వం ఉ ద్యోగం కాదన్న జగన్... అందుకే వాలంటీర్ అని పేరు పెట్టామన్నారు. ఎవరైనా మిమ్మల్ని ఈ పని చేయొద్దు ఆ పని చేయొద్దు అని అంటే మాత్రం గట్టిగా సమాధానం చెప్పాలన్నారు. మీ సేవలకు ఇచ్చే అవార్డు కార్యక్రమం మూడో ఏడాది కూడా ఇస్తున్నామని తెలిపారు. సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పేరుతో పది రోజుల పాటు జరిగే సత్కారాలు ప్రారంభిస్తా న్నామన్నారు. ప్రభుత్వం తరపున ఈ ఏడాది 239కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు మూడేళ్లుగా 705 కోట్ల రూపా యలు ఖర్చు చేసినట్టు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి చంద్రబాబు నెగటివ్ కామెంట్స్ చేస్తున్నారని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థ అంటేనే చంద్రబాబుకు కడుపు మంట అని అన్నారు. డజనుర జెలసిల్ మాత్రలు వేసినా తగ్గదని ఎద్దేవా చేశారు. అందుకే వాలంటీర్లు వ్యవస్థ రద్దు చేసి జన్మభూమి కమిటీలు పెడతామని కూడా అన్నారన్నారు.

# దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

## జగన్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అయ్యన్న

విశాఖపట్టణం,మే19( : జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అందుకే 14 నెలలు జగన్‌ని జైల్లో పెట్టారన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృశ్రుద్ధి తిరోమనంలో



సాగుతోందన్నారు. హేతుబద్దత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఉన్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తగిన విధంగా మరింతగా ముందుకు వెళ్లేలా చేయాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. 24 వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తే 60 నుంచి 70 శాతం వరకు కాంగ్రెస్, వైకాపా వాళ్లే లబ్ధి పొందారన్నారు. ఎందుకంటే గత పదేళ్లలో సామాన్యులకు రుణాలివ్వకుండా వారే తీసుకున్నారని అన్నారు. గత పదేళ్లలో చెరువులు ఆక్రమించుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. కానీ ఇవాళ వాటిని విస్మరించి జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లించే యత్నాలతో ఎపిని అధోగతి పాలు చేస్తోందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని ధరలు పెంచి ప్రజల నడ్డివిరు స్తోందని అయ్యన్న మండిపడ్డారు.

# మంచితనమే.. శాపమైంది...

ఒంగోలు, మే 19,ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలంలో వివాహిత మరణం కలకలం రేపుతుంది. జిల్లెళ్లపాడుకు చెందిన రాధ అనే మహిళ మృతిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఆమె మృతికి స్నేహితుడే హంతకుడిగా భావిస్తున్నారు పోలీసులు. నిందితుడు కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. వెలిగండ్ల మండలం గుండ్లోపల్లి గ్రామానికి చెందిన కాశిరెడ్డి.. బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీ రన్ చేస్తున్నాడు. హైస్కూల్ కాస్ మేట్ కావడంతో కాశిరెడ్డికి.. తన భర్తతో 80లక్షలు రూపాయలు వడ్డీకి ఇప్పించింది రాధ. తీసుకున్న డబ్బులో కొంత తిరిగిచ్చేస్తా తాను చెప్పిన చోటికి వెళ్తే తనవాళ్లు డబ్బులిస్తారు అని రాధాకు మెసేజ్ చేశాడు కాశిరెడ్డి. దీంతో నిజమేనని నమ్మిన రాధ బిడ్డను వెంటబెట్టుకుని కనిగిరి వెళ్లారు. చిన్నాన్న ఇంటిలో పిల్లాడిని వదిలి.. పామూరు బస్టాండ్ వద్దకు చేరారు. షాపింగ్ చేశారు. కాసేపటి తర్వాత కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే.. ఇదిగో వచ్చేస్తున్నా అని చెప్పారు. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో పోలీసులకు కంప్లైంట్ చేశారు ఆమె తల్లిదండ్రులు. సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా రాధ జిల్లెళ్లపాడు సమీపంలోనే ఉందని పోలీసులు సమాచారం ఇచ్చారు. అక్కడికి వెళ్లి చూడగా ఆమె విగత జీవిగా ఉంది.హత్య చేసి యాక్సిండెట్ గా క్రియేట్ చేశారని ఆరోపిస్తున్నారు మృతురాలి బంధువులు. ఇదే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# కోస్తాలో బాబు... రాయలసీమలో లోకేష్

## టీడీపీలో ఫుల్ జోష్



విజయవాడ, మే 19,రాజకీయ పార్టీలు ప్రజల్లో ఎంత కలసి?పోతే ఓట్ల పరంగా అంత అడ్వాంటేజ్ వస్తుంది. ఆ విషయం రాజకీయ పార్టీలకు తెలియనిదేం కాదు. అయితే ఇలాంటి అడ్వాంటేజ్ ప్రతిపక్ష పార్టీలకు ఎక్కువగా ఉంటుంది. ఎంత మేర ఉపయోగించుకుంటారన్నది కీలకం. ప్రస్తుతం ఏపీలో ఎన్నికలకు ఇంకా ఏడాదికిపైగా సమయం ఉంది . కొంత కాలంగా ఏపీలో ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలే కనిపిస్తున్నాయి. ఇతర పార్టీలు సైలెంట్ గా ఉన్నాయి. జనసేనాని ఇంకా రంగంలోకి దిగలేదు. సీఎం జగన్ కూడా .. పల్లెబాట అంటున్నారు కానీ ఎప్పటికో తెలియదు. ఇప్పటికైతే ఓ వైపు లోకేష్.. మరో చంద్రబాబు పర్యటనలతో ఎటు చూసినా టీడీపీనే కనిపిస్తోంది. నారా లోకేష్ పాదయాత్ర వంద రోజులు దాటింది. విరామం అనేది లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకూ సాగుతున్న పాదయాత్ర ప్రజల్లోకి చొచ్చుకెళ్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకూ ఆయన రెండు లక్షల మంది సెల్ఫీలు ఇచ్చి ఉంటారని అంచనా. అలాగే ప్రతీ రోజూ ఓ వర్గంతో చిన్న పాటి సమావేశాలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహిస్తున్నారు. సభల వల్ల ఇంపాక్ట్ కంటే చిన్న చిన్న మీటింగ్‌లతో కొన్ని వర్గాలకు భరోసా ఇవ్వడం వల్ల వచ్చే ప్రభావం ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. పాదయాత్ర ద్వారా లోకేష్.. పార్టీలకు అతీతంగా మంచి చేస్తారనే తనను కలిసిన వారిలో కల్పిస్తున్నారు. అదిప్లస్ అవుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయ.లోకేష్ పాదయాత్ర జోష్ ఓ వైపు సాగుతూండగా?న.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో అన్ని జిల్లాలు చుట్టేస్తున్నారు. వివిధ రకాల కార్యక్రమాలు కింది స్థాయి జనం నాడిని పట్టడంతో పాటు వారికి భరోసా ఉండేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తెర వెనుక ఎప్పటికప్పుడు వ్యూహాలు ఖరారు చేసుకునే స్ట్రాటజిస్టుల బృందం పని చేస్తోంది. వారు చంద్రబాబు, లోకేష్ పర్యటలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనవరి నుంచి బస్సు యాత్ర ప్రారంభించాలని అనుకున్నారు. ముందస్తు ఎన్నికలు ఉంటాయన్న కారణంగా అలా అనుకున్నారు. ముందస్తు ఉండదని తేలిన తర్వాత ఆయన పెండింగ్ సినిమాలను పూర్తి చేయడంలో బిజీ అయిపోయారు. మళ్లీ డిసెంబర్ లో ముందస్తు ఉంటాయంటే జూన్ నుంచి ఏపీలోనే ఉంటానని చెప్పారు. కానీ అలాంటి అవకాశాలు కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. మార్చిలోనే ఎన్నికలు ఉంటాయని బొత్స సత్యానారాయణ లాంటి వాళ్లు చెబుతున్నారు. దీంతో పవన్ వారాహి యాత్ర కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉంది. సీఎం జగన్ జిల్లాల టూర్లు చేస్తానని చాలా కాలంగా చెబుతున్నారు. ఆయన జిల్లాలకు వెళ్లి బటన్ నొక్కి వస్తున్నారు.

# అవినాష్ రెడ్డి పారిపోవట్లేదన్న సజ్జల


విజయవాడ, మే 19, అవినాష్ రెడ్డి పారిపోవడం లేదని సీబీఐ విచారణకు సహకరిస్తున్నారని ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన అవినాష్ రెడ్డిపై మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. సీబీఐ విచారణకు హాజరయ్యేందుకే అవినాష్ రెడ్డి హైదరాబాద్ వచ్చారన్నారు. తల్లికి అనారోగ్యంగా ఉందన్న సమచారం రావడం వల్లనే ఆయన విచారణకు హాజరు కాకుండా పులివెందుల వెళ్లారని.. ఇవాళ కాకపోతే రేపైనా సీబీఐ ముందు హాజరవుతారని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మీడియానే వెంటపడుతోందని ఆరోపించారు. హైదరాబాద్ నుంచి పులివెందుల బయలుదేరిన ఎంపీ అవినాష్ రెడ్డి తాడిపత్రి వద్ద చుక్కలూరు సమీపంలో తల్లిని పరామర్శించారు. పులివెందుల నుంచి అంబులెన్స్‌లో హైదరాబాద్ కు అవినాష్ రెడ్డి తల్లిని తరలిస్తున్నారు. అవినాష్ రెడ్డి తన కాన్వాయ్ తో అంబులెన్స్ తో హైదరాబాద్ బయలుదేరినట్లుగా తెలుస్తోంది. అవినాష్ రెడ్డి తల్లితో పాటు జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉన్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు సీబీఐ అధికారులు అవినాష్ రెడ్డిని అనుసరించారు. కర్నూలు వరకూ అవినాష్ రెడ్డిని అనుసరించినట్లుగా తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి మరోసారి సీబీఐ విచారణకు హాజరు కాలేదు. సీబీఐ విచారణకు హాజరయ్యేందుకు పులివెందుల నుంచి హైదరాబాద్ వచ్చిన ఆయన ఉదయం పది గంటల సమయంలో సీబీఐ విచారణకు బయలుదేరారు. అయితే అదే సమయంలో ఆయనకు పులివెందుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఆయన తల్లి అనారోగ్యంతో పులివెందుల ఆస్పత్రిలో చేరారన్న సమాచారం వచ్చింది.

# నేను సాధించిన ఈ ప్రతిభ నా తండ్రికే అంకితం

అనంతపురం విభారే ప్రతినిధి మే 19 వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన ఎన్ ఎర్రిస్వామి లేట్ కూతురు ఎన్ పూర్ణిమ 2022 23



సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి లో సాధించిన ప్రతిభ తన తండ్రికి దక్కుతుందని విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులైన కుసుమ పుల్లారెడ్డి గారిచే ది ఎడిషన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థినికి ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం విద్యార్థిని ఎన్ పూర్ణిమ మాట్లాడుతూ ఎడిషన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ జి కిరణ్ కుమార్ సార్ ఆధ్వర్యంలో నడపబడుతున్నటువంటి స్కూళ్లలో నేను చదువుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు అంతే కాకుండా నాలాంటి మరి ఎంతో విద్యార్థులు విద్యార్థులను మరింత మెరుగ్గా మార్కులు సంపాదించుకునే విధంగా మా గురువులైన జి కిరణ్ కుమార్ సార్ కృషి చేస్తారని భావిస్తున్నాను అన్నారు తన తండ్రి బ్రతికుంటే నేను సాధించిన ఈ విజయాన్ని



ఆయన ఎంతో సంతోషించే వారిని ఆ విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 600 మార్కులు గాను 585 మార్కులు సాధించి అత్యంత ప్రతిభని కనబరిచిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి గంగుల

తిరుమల,మే19: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎ÷-లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ శుక్రవారం తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 31 నకరీంనగర్ పట్టణంలోని పద్మనగర్‌లో 10 ఎకరాల స్థలంలో నిర్మించే శ్రీవెంకటేశ్వర ఆలయ భూమిపూజకు రావాల్సిందిగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిని వారు ఆహ్వానించారు.గమశాస్త్రం ప్రకారం ఆలయంలో నిర్మించే అంతరాలయం, గోపురాలు, బాహ్యలయ నిర్మాణాల నమూనాలతో పాటు మూల విరాట్టు, పోటు, ప్రసాద వితరణ కేంద్రం, తదితర అంశాలను వారు ఆయలంలో పరిశీలించారు. మంత్రి వెంట తెలంగాణ టీటీడీ బోర్డు అడ్వయిజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు ,దొంత రమేష్ తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

శనివారం 20-05-2023

## ఓ వైపు ఎండలు..మరో వైపు నీటి ఎద్దడి

ఎండల తీవ్రత వల్ల దేశ వ్యాప్తంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. మంచినీటి కొరతపై ఐక్యరాజ్యసమితి సంచలన నివేదిక విడుదల చేసింది. 2050 నాటికి భారతదేశం నీటి కొరతతో తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదికలో పేర్కొంది. నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రపంచ పట్టణ జనాభా 2016వ సంవత్సరంలో 933 మిలియన్ల నుంచి 2050 నాటికి 2.4 బిలియన్లకు పెరుగుతుందని అంచనా వేసింది. ఐరాస-2023 వాటర్ కాన్ఫరెన్స్‌కు ముందు విడుదల చేసిన యునైటెడ్ నేషన్స్ వరల్డ్ వాటర్ డెవలప్‌మెంట్ రిపోర్ట్ 2023లో నీటి కొరత విషయం వెల్లడైంది. ప్రపంచంలో నీటి సంక్షోభాన్ని నిరోధించడానికి బలమైన అంతర్జాతీయ యంత్రాంగాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే చెప్పారు. నీటి ఒత్తిడిలో నివసిస్తున్న వారిలో 80శాతం మంది ఆసియాలో నివసిస్తున్నారని చెప్పారు.ముఖ్యంగా, ఈశాన్య చైనా, అలాగే భారతదేశం, పాకిస్తాన్ దేశాల్లో నీటిఎద్దడి తప్పదని పేర్కొన్నారు. నీరు మన ఉమ్మడి భవిష్యత్తు. దానిని సమంగా పంచుకోవడానికి, స్థిరంగా నిర్వహించడానికి కలిసి పనిచేయడం చాలా అవసరం. ఈ సమస్యను పరిష్కరించుకోకుంటే కచ్చితంగా ప్రపంచ సంక్షోభం తలెత్తుతుందని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మందికి సురక్షితమైన తాగునీరు లేదని, 3.6 బిలియన్ల మందికి సురక్షితమైన పారిశుధ్యం అందుబాటులో లేదని నివేదిక తెలిపింది. 'మానవాళికి జీవనాధారం నీరు అని, ప్రజల మనుగడకు ఇది చాలా ముఖ్యమైంది అని గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు.ఓ వైపు వడదెబ్బతో జనాలు పిట్టల్లా రాలిపోతుంటే.. మరో వైపు తాగునీటి కొరత నానాటికి తీవ్ర రూపం దాల్చుతోంది. అడుగంటిన బావులు, ఎండిన చెరువుల వల్ల ప్రజలు చుక్కనీటి కోసం నానాపాట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని పెయింట్ గ్రామం తీవ్రమైన నీటి కొరతతో సతమతమవుతోంది. నీళ్ల కోసం ఆ గ్రామ ప్రజలు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రమాదకర రీతిలో బావి నుంచి నీళ్లు సేకరిస్తున్నారు. ఇక్కడ నీటి ఎద్దడి కారణంగా మహిళలు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి నేల బావి నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న చిన్న బకెట్లు, డబ్బాలకు తాళ్లు కట్టి ప్రమాదకర రీతిలో నీళ్లు సేకరిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక్క నాసిక్ జిల్లాలోని పెయింట్ గ్రామంలోనే కాకుండా మహారాష్ట్రలోని అనేక ఇతర ప్రాంతాల్లో కూడా దాదాపు ఇదే పరిస్థితి.దీనిపై ఆ రాష్ట్ర మంత్రి దాదాజీ భూసే మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ కింద నీటిని అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రభావిత గ్రామాలకు సమీపంలోని డ్యామ్ నుంచి త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని సహపూర్ గ్రామానికి చెందిన మహిళలు గత 10 రోజులుగా తీవ్ర నీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. తాగు నీళ్ల కోసం ఆ రాష్ట్రంలో పలు చోట్ల నిరసనలు సైతం జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎంటువంటి సాయం అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని తీవ్ర నీటి కొరతను వ్యతిరేకిస్తూ మంగళవారం దాదాపు 50 మంది మహిళలు ఖాళీ బకెట్లు, పాత్రలతో వీధుల్లోకి వచ్చారు. ప్రపంచ జనాభాలో 26 శాతం మందికి శుద్ధమైన తాగునీరు అందడం లేదని, 46 శాతం మందికి కనీస పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో లేవని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోని ప్రజలందరికీ 2023 నాటికల్లా శుద్ధమైన తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు అందాలని ఐరాస పెట్టుకొన్న లక్ష్యానికి చాలా దూరంలో ఉన్నామని యూఎన్ వరల్డ్ వాటర్ డెవలప్‌మెంట్ రిపోర్టు-2023లో పేర్కొన్నది. లక్ష్యాలను చేరుకొనేందుకు ఏడాదికి 600 బిలియన్ నుంచి ఒక ట్రిలియర్ డాలర్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని నివేదిక కాన్నర్ తెలిపారు. గత 40 ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా నీటి వినియోగం ఏడాదికి దాదాపు ఒక శాతం వరకు పెరుగుతున్నదని పేర్కొన్నారు.ఈ సమస్యపై అక్కడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం విశేషం.

# ఏపీకి మరో వందేభారత్ ట్రైన్



శ్రీకాకుళం, మే 19, కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ఈ రైళ్లు నడుస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. రెండు రైళ్లను కేటాయించింది కేంద్రం. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ఒక రైలు నడుస్తుంటే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి మరో వందేభారత్ పరుగులు పెడుతోంది. తాజాగా మరో (మూడోది) వందేభారత్ ఏపీ మీదుగా నడవబోతోందనే ప్రచారం జరుగుతోంది.. దీనికి కారణం లేకపోలేదు. వందేభారత్ రైలు శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఈ రైలు రాత్రి 7.15 గంటల సమయంలో స్టేషన్‌లో ఆగింది.. ఈ వందేభారత్‌ను చూసేందుకు ప్రయాణికులు ఎగబడ్డారు.. తమ మొబైల్స్‌లో సెల్ఫీలు దిగారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పలాసకు తొలిసారి రావడం విశేషం.. దీని గురించి జనాలకు కూడా ఎలాంటి సమాచారం లేదు. అంతేకాదు ఈ రైలు ఆగడాన్ని చూసి రైల్వే సిబ్బంది కూడా ఒకింత ఆశ్చర్యపోయారు. ఈ వందేభారత్ దాదాపు పది నిమిషాల పాటు పలాస రైల్వే స్టేషన్‌లో ఆగిందట. డ్రైవర్లు, గార్డులు మారిన తర్వాత అక్కడి నుంచి రైలు అక్కడి నుంచి కదిలింది.ఏపీ మీదుగా మూడో వందేభారత్ పరుగులు పెట్టబోతుందా అనే చర్చ జరుగుతోంది. ఈ రైలును విశాఖపట్నం మీదుగా భువనేశ్వర్ వరకు ట్రయల్ రన్ నిర్వహించారనే చర్చ జరుగుతోంది. వందేభారత్ వేగానికి తగిన విధంగా ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి విజయవాడ వరకు ఈ రైలు నడుస్తుందనే ప్రచారం మొదలైంది. ఈ రైలు ఎక్కడి నుంచి ఎక్కడికి నడుస్తుందనే క్లారిటీ లేకపోయినా.. ట్రయల్ రన్ మాత్రం నిర్వహించినట్లు చెబుతున్నారు.కేంద్రం కూడా దేశంలో అనేక నగరాలు, ముఖ్య పట్టణాలు, రాష్ట్ర రాజధానులకు వందేభారత్ రైళ్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే భువనేశ్వర్ నుంచి ఈ వందేభారత్‌ను నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఈ రైలుపై క్లారిటీ రావాల్సింది ఉండగా.. ప్రస్తుతం ట్రయల్ రన్ కోసం పట్టాలెక్కించారని.. త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ ఈ రైలు ప్రారంభమైతే ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి వందేభారత్ విశాఖకు నడుస్తోంది. ఈ రైలు విశాఖపట్నం నుంచి ఉదయం 5.45 గంటలకు బయలుదేరి.. రాజమండ్రి 7.55, విజయవాడ 10.00.. ఖమ్మం 11.00.. వరంగల్ 12.05.. సికింద్రాబాద్ 14.15 గంటలకు చేరుకుంటుంది. మళ్లీ సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 15.00 (3 గంటలు) గంటలకు బయల్దేరి.. వరంగల్ 16.35.. ఖమ్మం 17.45.. విజయవాడ 19.00.. రాజమండ్రి 20.58.. విశాఖ 23.30 (11) గంటలకు వస్తుంది. ఆదివారం తప్ప మిగతా రోజుల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులో ఉ ంటుంది.అలాగే సికింద్రాబాద్ నుంచి తిరుపతికి మరో వందేభారత్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ రైలు ఉదయం 6గంటల 15 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. నల్గొండకు ఉదయం 7.30కు చేరుకుంటుంది. ఆ తర్వాత గుంటూరుకు 9.40.. ఒంగోలు 11.10.. నెల్లూరు మధ్యాహ్నం 12.30 గంటలకు వెళుతుంది. తిరుపతికి మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుంటుంది. మళ్లీ తిరుపతి నుంచి మధ్యాహ్నం 3.15గంటలకు బయల్దేరి రాత్రి 11.30గంటలకు సికింద్రాబాద్ వచ్చేస్తుంది. ఈ రైలు మంగళవారం అందుబాటులో ఉండదు.

# జర్నలిస్టుల ధర్నాకు షర్మిల మద్దతు



హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జర్నలిస్టులు చేస్తున్న మహా ధర్నాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్ఇ వైఎస్ షర్మిల పాల్గొని మద్దతు తెలిపారు. షర్మిల మాట్లాడుతూ పోలీసుల చేత నా మీద ఒక కేసు పెట్టించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకుల విషయంలో మేము కేసీఆర్ ను తప్పు పడితే కేసు పెట్టారు. టీఎస్పీఎస్సీ లో ఐటి శాఖ ను విమర్శ చేశామని కేసు పెట్టారు. మాకు కేసులు కొత్తేం కాదు. నన్ను ఒక రోజు జైల్లో కూడా పెట్టారు. కేసీఅర్ ఒక నియంత. .దేనికి భయపడం. జర్నలిజం కి నా సలాం. జర్నలిస్టులకు సలామ్. ప్రజలకు,ప్రతిపక్షాలకు గొంతు మీరు. జర్నలిస్ట్ అనే వాళ్లు లేకుంటే సమస్యలు బయటకు రావు. 9 ఎండ్ల బంగారు తెలంగాణలో జర్నలిస్టులు ఆందోళన చేయడం బాధాకరం. జర్నలిస్టులు సన్మానం చేయమని అడగలేదు. కేవలం మీకు రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని అన్నారు. కేసీఅర్ జర్నలిస్టులను విస్మరించడం అన్యాయం. వైఎస్సార్ హయాంలో జర్నలిస్టులకు ఎంతో న్యాయం జరిగింది. వైఎస్సార్ హయంలోనే 70 ఎకరాలు జవహర్ లాల్ హౌజింగ్ సొసైటీకి కేటాయించారు. అది కాస్త కేసుల్లో ఇరుక్కుంది. వైఎస్సార్ మరణం తర్వాత ..అప్పుడున్న కాంగ్రెస్ కానీ..ఇప్పుడు కేసీఅర్ కానీ పట్టించుకోలేదు. వైఎస్సార్ హయాంలో జిల్లాల్లో కలెక్టర్ల చేత ఎంతో మందికి ప్రభుత్వ స్థలాలు ఇప్పించారు. విద్య వైద్యంలో పెద్ద పీట వైఎస్సార్ వేశారు. సీఎంఆర్ఎఫ్ నుంచి ఎంతో మంది జర్నలిస్టులకు ఆదుకున్నారు. వైఎస్సార్ ఎంతో చేస్తే కేసీఅర్ మాత్రం జర్నలిస్టులను మోసం చేశారు. సొసైటీలో భూముల కేసు సుప్రీం కోర్టులో గెలిచినా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి చిత్త శుద్ధి లేదు. అందరికీ వరాలు ఇచ్చినట్లే.జర్నలిస్ట్ లను కేసీఅర్ మోసం చేశాడు. పైన పటారం..లోన లోటారం అని కేసీఅర్ చెప్పాడు. సైనికుల మాదిరిగా జర్నలిస్ట్ లను కేసీఅర్ పోల్చారు. ఇన్ని మాటలు చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. వరంగల్ వెళ్లి అక్కడ కాలనీ కడుతం అని చెప్పారు. హైదరాబాద్ జర్నలిస్టులు అసూయ పడేలా కాలనీ అన్నారు. క్లబ్ హౌజ్ లు అన్నాడు.. సినిమా హాల్స్ అన్నాడు..మార్కెట్ లు అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. జర్నలిస్టులకు భూములు ఇవ్వడానికి కుదరదు కానీ.. అమ్ముకోడానికి మాత్రం భూములు ఉంటాయి. జర్నలిస్టులకు భూములు ఇస్తే కమీషన్లు రావు అని అందుకే ఇవ్వడం లేదు. కేసీఅర్ పాలనలో అసలు జర్నలిస్ట్ లకు కనీస మర్యాద కూడా లేదు. పాదయాత్రలో జర్నలిస్టుల కష్టాలను చూశాం. స్వేచ్ఛగా వార్తలు రాసే పరిస్థితి లేదని బాధ పడని జర్నలిస్ట్ లేడు. పాదయాత్ర లో నేను ఎమ్మెల్యే ల అవినీతి గురించి చెప్పిన ప్రతి నిజం నాకు జర్నలిస్టులు చెప్పినవే నని అన్నారు.

# సెంటు స్థలం రివ్యూ......

### కోర్టు తీర్పు అనుకూలంగా రాకపోతే...

అమరావతి, మే 19, అమరావతి రాజధాని అంశం ఏపీ రాజకీయాల్లో ఎప్పుడూ సంచలనమే. గత ప్రభుత్వం హైదరాబాద్ లాగా అబివృద్ధి చేసి .. మరో మెట్రో సిటీని సిద్ధం చేసుకుంటామని కలలు కన్నది. కానీ మారిన ప్రభుత్వం మాత్రం అసలు ఆ గ్రాఫిక్స్ ఎలా సాధ్యమని పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇప్పుడు రైతులు ఇచ్చిన భూముల్ని పేదలకు పంచేందుకు సిద్ధమయింది. నిజానికి ఆ భూముల్ని రైతులు పూర్తిగా ప్రభుత్వానికి పరిహారం తీసుకుని ఇవ్వలేదు. డెలవప్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం ఇచ్చారు. అక్కడే అసలు సమస్య వచ్చింది. రైతులకు చట్టం ప్రకారం కల్పించాల్సిన ప్రయోజనాలు కల్పించకుండానే హామీ ఇచ్చినట్లుగా అభివృద్ధి చేయకుండానే వారి భూముల్ని సెంటు స్థలాలకు ఇస్తున్నారు. ఇప్పుడు విషయం న్యాయస్థానంలో ఉన్నప్పటికీ పట్టాలు పంచడానికి రెడీ అయ్యారు. దీంతో వివాదం ప్రారంభయింది. యాభై వేల కుటుంబాలకు అమరావతిలో రైతులు ఇచ్చిన పొలాల్లో సెంటు స్థలాలను కేటాయించడం అంటే చిన్న విషయం కాదు. అయితే ఇలా ఇస్తున్న పట్టాలపై ఒక్క పేద కుటుంబానికి కూడా హక్కు రాదు. ఎందుకంటే సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది.. భూయాజమాన్య హక్కులు కోర్టు తీర్పు తర్వాతనే తేలుతాయని . ప్రస్తుతం రాజధాని అంశంపై పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ మరీ ఆర్ 5 జోన్ లో ఇళ్ల స్థలాలను ఏపీ ప్రభుత్వం ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. రేపు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థిస్తే.. ఈ ఇళ్ల స్థలాలు ఇప్పుడు పంపిణీ చేసినా పేదలకు హక్కులు లేకుండా పోతాయి. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. సుప్రీంకోర్టు అమరావతిలో సెంటు ఇళ్ల స్థలాలు ఇచ్చుకోవచ్చని చెప్పిందంటూ ప్రచారం జరుగుతోంది కానీ..అటు హైకోర్టు కానీ..ఇటు సుప్రీంకోర్టు కానీ ప్రభుత్వం పంపిణీ చేయాలనుకున్న పట్టాల విషయంలో జోక్యం చేసుకోబోమని మాత్రమే చెప్పింది. ప్రభుత్వానికి ఉన్న అధికారాల ప్రకారం ప్రభుత్వం చేస్తోంది. కానీ అది లీగలా..ఇల్లీగలా అనేది అమరావతిపై పిటిషన్లపై విచారణలోనే తేలనుంది. అందుకే జోక్యంచేసుకోబోమని చెప్పింది. ఒక వేళ అలా పంపిణీ చేయడం ఇల్లీగల్ అని..సీఆర్డీఏ చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని తీర్పు వస్తే అది ప్రభుత్వానికీ చెంపపెట్టు అవుతుంది. సీఎం జగన్ పేదలకు సెంటు స్థలాలుఇవ్వాలనుకుంటే.. అనేక చోట్ల ఇతర స్థలాలు ఉన్నాయి. వివాదాస్పద భూముల్నే ఇవ్వాల్సిన అవసరం లేదు. కానీ పేదల పేరుతో అమరావతిపై కుట్ర చేయడానికే ఇలా చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అమరావతిని నిర్వీర్యం చేయడానికి పేదలను అడ్డం పెట్టుకుంటున్నారని విపక్షాలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నాయి. సీఆర్డీఏ చట్టం ప్రకారం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా థర్డ్ పార్టీకి హక్కులు కల్పించడం సాధ్యమయ్యే విషయం కాదని చెప్పడానికి నిపుణులు అవసరం లేదని చెబుతున్నారు. ఈ లెక్క ప్రకారం చూస్తే రైతులకు పూర్తి స్థాయిలో.. నష్టపరిహారాన్ని దాదాపుగా 70 వేల కోట్ల వరకూ చెల్లిస్తే ఆ భూముల్ని ఎలాగైనా ఉపయోగించుకోవచ్చు. కానీ ప్రభుత్వం వద్ద అంత వెసులుబాటు లేదు. అందుకే పేదలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్న విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పుడు యాజమాన్య హక్కులు లేని పట్టాలను ఇవ్వడం వల్ల పేదలకు కూడా పెద్దగా మేలు జరగదు. అక్కడ వారు ఇళ్లు కట్టుకోవాల్సి ఉంటుంది. అలా ఇళ్లు కట్టుకున్న తర్వాత కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే వారి సొమ్ము మొత్తం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. కోర్టు తీర్పు వచ్చిన తర్వాతే ఇల్లు కట్టుకోండి అని చెబితే ప్రజలు నమ్మరు. అందుకే కోర్టు తీర్పులు క్లియర్ అయిన తర్వాతే అమరావతి భూములు పంపిణీ చేస్తే ప్రభుత్వం నిజాయితీగా ఉందని ప్రజలు నమ్ముతారన్న అభిప్రాయం వినిపస్తోంది. లేకపోతే పేదలు కూడా తమను రాజకీయ కుట్రలకు వాడుకుంటున్నారన్న అభిప్రాయానికి వస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దర్శిలో భారీ వర్షం

ఒంగోలు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో కురిచేడు మండలం బోధనంపాడు సమీపంలో భారీ వృక్షాలు రోడ్లపై విరిగిపడ్డాయి. కురిచేడు దర్శి ప్రధాన రహదారి కావడంతో భోదనంపాడు సమీపంలో వాహనాలు భారీగా నిలిచాయి. రోడ్లపై విరిగిపడ్డ చెట్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల రేకుల ఇళ్ల పై కప్పులు లేచిపోయాయి. విరిగిపడ్డ చెట్లను తొలగించి వాహనాలను త్వరగా పంపించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## అమ్మో... కొండ

కర్నూలు, మే 19, (న్యూస్ పల్స్)ఎండ వేడిమికి ఇటీవల పగిలిన కొండ రాయిని అధికారులు మరోసారి పరిశీలించారు. నెలరోజులుగా భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్న ప్రజలకు భరోసా ఇచ్చారు. కొండరాయి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఇటీవల కర్నూలు జిల్లా గోనెగండ్లలో ఎండ వేడికి బాహుబలి లాంటి కొండరాయికి పగుళ్లు వచ్చాయి. ఇది జరిగి నెలరోజులు గడిచిపోయింది. స్థానిక ఎస్సీ కాలనీ వాసులు ఇప్పటికి భయం గుప్పిట్లో నే జీవనం సాగిస్తున్నారు. పగుళ్లు వచ్చిన కొండరాయి ప్రస్తుతానికి ప్రమాదకరంగా మారింది. ఆ కొండరాయితో నుంచి ఎప్పుడు ఎలాంటి ముప్పు ముంచుకొస్తుందోనని కంగారు పడుతున్నారు. భానుడి ప్రతాపానికి ఎలాంటి ప్రమాదం ఎదుర్కోవాల్సి వస్తుందోనని హడలిపోతున్నారు. బిక్కుబిక్కుమంటూ ఎంతకాలం గడపాలని ఎస్సీ కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండరాయితో ఎప్పటికైనా ప్రమాదమే అన్ని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో చుట్టూరా కంచె ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాన్ని డేంజర్ జోన్‌గా ప్రకటించారు.అయితే అధికారులు మళ్లీ అటు వెళ్లలేదు. ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో కొండరాయిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇటీవల కాలనీవాసులు ఆందోళనకు దిగారు. కర్నూలు- బళ్లారి రహదారిపై ధర్నా చేపట్టారు. కొండరాయిని తొలగించని అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు హామీ ఇచ్చి ఆ తర్వాత పత్తా లేకుండా పోయారన్నారు. ఈ కొండరాయి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తుండటంతో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఎస్సీ కాలనీ వాసుల ఆందోళనపై 36 రోజుల తరువాత స్థానిక అధికారులు స్పందించారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు నుండి వచ్చిన మైనింగ్ ఎక్స్పర్ట్ బృందంతో కొండరాయిని పరిశీలించారు. కొండరాయికు ప్రస్తుతం సపోర్ట్‌గా రాడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఓవైపు నుండి కొండను చిన్నగా తొలగించనున్నారు. గ్రామస్తులు ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

## తిరుమలగిరిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో.. ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో.. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ప్రారంభమైంది. గత తొమ్మిదేళ్ల కాలంలో.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని.. ఇప్పుడు దేశం అంతా తెలంగాణ వైపు చూస్తుందని.. ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తిరుమలగిరి సెంటర్ నుంచి భారీ ర్యాలీగా తీసి.. కిషోర్ నివాసం సమీపంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎంపి బడుగుల లింగయ్య, జడ్పీ చైర్మన్ దీపిక సహ పలువురు నాయకులు, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాళ్ల దాడిలో గాయపడ్డ టీడీపీ కార్యకర్త మృతి

ఒంగోలు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో గత నెల 21 చంద్రబాబు పర్యటన లో రాళ్ల దాడి లో గాయ పడ్డ రాజయ్య అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. .. గ్రామం టీడీపీ కార్యకర్త రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు టీడీపీ నాయకులు...రాజయ్య కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చంద్ర బాబు ప్రకటించారు.. టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు.జిల్లా అధ్యక్షుయుడు నుకసాని బాలాజీ.కనిగిరి ఇంచార్జి ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి. గిద్దలూరు ఇంచార్జి అశోక్ రెడ్డి కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాజయ్య కుటుంబానికి 10 లక్షల రూపాయల.

# పెరిగిన ధరలతో సామాన్యుడి జీవితం అస్తవ్యస్థం

**ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు**

శ్రీకాకుళం,మే19 :టీడీపీ గెలుపే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేయాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల పెరిగిన ధరలతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి, ఎస్సీ, బీసీ, ఇతర కార్పొరేషన్ల ద్వారా పథకాలు, విదేశీ చదువులకు ఇచ్చే ప్రోత్సాహకాలు నిలిపివేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేలా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. హామీలు గుప్పించడం, మభ్యపెట్టడం, ప్రజలు నెత్తిన భారం వేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా.. టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తంచేశారు. వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైసీపీ పాలనలో ఊరికో ఉన్మాది తయారయ్యారని.. ప్రభుత్వ ఉదాసీన వైఖరితోనే కిరాతకులు పెట్రేగుతున్నారని అన్నారు. ఆడబిడ్డకు కష్టమొస్తే గన్ కంటే ముందు వస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాళ్లను గన్‌తో కా ల్చేందుకు జగన్ ఎందుకు రావడంలేదని అన్నారు. ఇళ్లలోకి చొరబడి మహిళలను ఎత్తు కెళ్లి అత్యాచారాలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. మహిళలను వేధించిన కేసుల్లో పలువురు వైసీపీ నేతలే ఉన్నారని వెల్లడించారు.

# పోలవరంతోనే సమస్యలు తీరుతాయి

**సీమ నీటి అవసరాలను గుర్తించాలి**

కడప,మే19: రాయలసీమవాసుల ఉద్యమ ఫలితంగానే పోలవరం ప్రాజెక్టు వచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అన్నారు. అందువల్ల రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి నీటి వాటా పొందే వరకు నిరంతర పోరాటాన్ని చేయాలన్నారు. రాయలసీమకు సాగునీటిపై చట్టబద్ధ హక్కు కల్పించాలని, సీమ ప్రాజెక్టులను నిర్మించాలని ఉద్యమాన్ని తీవ్రతరం చేసినప్పుడు ఏవో ఒక ప్రాజెక్టును ప్రారంభించడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కూడా అలాంటిదేనన్నారు. ఈ పథకం ద్వారా రాయలసీమ శాశ్వతంగా సస్యశ్యామలం అవుతుందని పేర్కొనడం అవాస్తమన్నారు. రాయలసీమ సాగునీటి సాధన ఉద్యమ ప్రభావాన్ని నీరుగార్చేందుకే ప్రభుత్వం తాత్కాలిక పథకాలను హడావుడిగా ప్రారంభిస్తోందని విమర్శించారు. తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూ, ఆయకట్టు పరిరక్షణకు హామీ దక్కాల్సి ఉందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా అనంతపురం జిల్లాలోని 1.18 లక్షల ఎకరాలు, జిల్లాలోని 80 వేల ఎకరాలు, హెచ్చెల్సీ కింద 2.95 లక్షల ఎకరాలకు, కేసీ కెనాల్ కింద 2.65 లక్షల ఎకరాలకు నీరందుతుందా అని ప్రశ్నించారు. గోదావరికి, కృష్ణా జలాలను మళ్లించే దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి ఎవరూ ప్రశ్నించడం లేదని ఆయన విమర్శించారు.

# అక్రమంగా శ్రీవారి లడ్డూల తరలింపు

తిరుమల శ్రీవారి పోటులో అక్రమార్కుల వ్యవహారం బయటకు వచ్చింది. శ్రీవారి పోటులో తయారు చేసిన లడ్డూలను తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమాలను విజిలెన్స్ అధికారులు శుక్రవారం రోజు గుర్తించారు. ఈ వ్యవహారంలో శ్రీవారి ఆలయ పోటులోని ఓ వ్యక్తితో పాటుగా మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అటు తిరుమలలో రద్దీ భారీగా పెరిగింది. దర్శనం కోసం 36 గంటల సమయం పడుతోంది. దాదాపు రెండు కిలో మీటర్ల మేర భక్తులు బారులు తీరారు. అకస్మాత్తుగా ఈ రద్దీ పెరిగింది. లడ్డూల అక్రమ తరలింపు:తిరుమలలో లడ్డూ పోటులో పని చేసే వారే ఈ లడ్డూ అక్రమ తరలింపు వ్యవహారంలో ఉన్నట్లుగా గుర్తించారని సమాచారం. మూడు రోజుల క్రితం శ్రీవారి ఆలయంలోని లడ్డూ పోటు నుంచి బూందీపోటులోకి లడ్డూలను ట్రేలలోల కన్వేయర్ బెల్ట్ ద్వారా పంపారు. అక్కడ నుంచి లడ్డూ విక్రయ కేంద్రానికి ట్రేలు ట్రాలీల్లో సిబ్బంది తరలించి, వారికి ఇచ్చిన కౌంటర్లలో చేరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో లడ్డూ కౌంటర్లలోకి ఇవ్వాల్సిన ట్రేల కంటే అదనంగా 10-15 ట్రేలలో లడ్డూలు వచ్చినట్లు విజిలెన్స్ తనిఖీల్లో గుర్తించారు. ఒక ట్రేలో 50 లడ్డూలు ఉంటాయి. ఈ లెక్కన రూ 35 వేలకు పైగా విలువైన లడ్డూలను తనిఖీలు లేకుండా శ్రీవారి ఆలయం నుంచి నేరుగా లడ్డూ కౌంటర్లకు చేరినట్లు ప్రాథమికంగా తేల్చారు...

# సొంతింటి కలను నిజం చేసిన జగన్ మోహన్ రెడ్డి

పిఠాపురం నిరుపేదల సొంతింటి కలను నిజం చేసి చూపించిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేద ప్రజలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తే చూసి ఓర్వలేక నారా చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు.. రాష్ట్రంలో పేద ప్రజలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ విషయమై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పిఠాపురం మండలం ఎల్లం ఓ.ఔ.పురం గ్రామంలో ఎమ్మెల్యే దొరబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పెండెం దొరబాబు గ్రామంలో నిరసన ర్యాలీ చేపట్టారు నారా చంద్రబాబునాయుడు కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏనాడూ నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇస్తే చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు ...ఈ కార్యక్రమంలో. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు.

# దెబ్బకు దిగిచ్చిన ప్రభుత్వం....

నెల్లూరు, మే 19, రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవల్ని నిలిపివేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ హెచ్చరించడంతో కలకలం రేగింది. దీంతో ఆస్పత్రుల ప్రతినిధులతో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈఓ అత్యవసరంగా సమావేశం అయ్యారు. అప్పటికప్పుడు ప్రభుత్వం రూ368 కోట్ల రుపాయల నిధులను విడుదల చేయడంతో వ్యవహారం సద్దుమణిగింది.పెండింగు బకాయిలను చెల్లించకపోతే శుక్రవారం నుంచి రోగులకు వైద్యసేవలు నిలిపివేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ స్పెషాల్టీ హాస్పిటల్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ప్రైవేట్ ఆస్పత్రులకు సుమారు రూ.1,500 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో ఆస్పత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, సమస్యలతో ఆసుపత్రులను ఎలా నడపగలగమని ప్రశ్నించింది.ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగినవారికి అందించిన సేవలకు సంబంధించి గత జులై/ఆగస్టు నుంచి బిల్లులు పెండింగులో ఉన్నాయని ఓ ప్రకటనలో పేర్కొంది. వాటిలో 10% మాత్రమే విడుదల చేస్తే ఎలాగని మండిపడింది. దీంతో గురువారం సాయంత్రం అత్యవసరంగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆరోగ్యశ్రీ సీఈఓ హరేంధీరప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ ప్రతినిధులతో మాట్లాడారు.అప్పటికప్పుడు 'రూ.368 కోట్ల రుపాయల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రెండు వారాల్లోగా మరో రూ.550 కోట్లు విడుదలవుతాయని, రోగులకు ఆరోగ్య సేవలు కొనసాగించాలని కోరారు. బకాయిల చెల్లింపుల కోసం చర్యలు తీసుకోకుంటే తమ భవిష్య కార్యాచరణ ప్రకటించక తప్పదని ఆశా ప్రతినిధులు వెల్లడించారు. పాక్షికంగా నిధుల చెల్లింపుతో ఆస్పత్రులు ఆందోళన విరమించాయి.ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగుతాయని ట్రస్టు సీఈఓ హరేంధీర ప్రసాద్ వెల్లడించారు. సేవలు నిలిపివేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు.వైసీపీ పాలకుల అసమర్ధ ఆర్థిక నిర్వహణ వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయని జనసేన ఆరోపించించింది. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా వైద్యం చేసే నెట్వర్క్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు బకాయి పడిందని, తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆసుపత్రుల నిర్వాహకులు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినా

సరిగా స్పందించ లేదని ఆరోపించారు. అరకొరగా నిధులు ఇచ్చి పేదలకు వైద్యం చేయిస్తున్నాం అని మభ్యపెట్టే ప్రయత్నాలే ప్రభుత్వం వైపు నుంచి ఉన్నాయన్నారు.బకాయిలు చెల్లించకపోతే వైద్య సేవలు కొనసాగించలేమని నెట్వర్క్ ఆసుపత్రులు గత నెలలోనే తేల్చి చెప్పినా ప్రభుత్వం స్పందించలేదని పేదల పక్షం ఉన్నామని గొప్పలు చెప్పుకొనే వ్యక్తి పాలన ఇదేనని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే ఇక్కట్ల

పాలయ్యేది పేదలే అని తెలుసుకోవాలన్నారు.ముఖ్యమంత్రికి నిజంగా పేదలపై ప్రేమ ఉంటే బటన్ నొక్కి నిధులు ఇచ్చి, ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోకుండా చూసేవారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతిపక్షాలను విమర్శిస్తూ కాలం వెళ్ళ బుచ్చుతూ అదే పాలన అనుకొనే ముఖ్యమంత్రి ముందుగా ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మింగుడు పడని లాజిక్....

కాకినాడ, మే 19, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్న లాజిక్‌లను, లెక్కలను ఎవరూ నమ్మడం లేదు. విశ్వసించడం లేదు. తాను పొత్తుకు డిసైడ్ అయిపోయి ఏదేదో చెప్పేస్తున్నట్లే ఉంది. పొత్తులు ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని పవన్ కల్యాణ? ఇటీవల కొత్త లాజిక్ తెచ్చారు. ఈ లాజిక్ జనసైనికులకే మింగుడుపడటం లేదు. రాజకీయ అవగాహన లేదనుకున్నారా? తానే అదే ఇబ్బందితో ఉన్నారా? అర్థం కావడం లేదు. పొత్తులు లేకుండా భారతదేశంలో ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి రాలేదు. అదే సమయంలో పొత్తులు కుదుర్చుకుని ఎటూ కాకుండా పోయిన పార్టీలు ఎన్ని లేవన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవల కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పొత్తుల వల్లనే పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. అందులో బీఆర్ఎస్, బీజేపీలను ఉదహరించారు. ఆ రెండు పొత్తుల వల్లనే బలోపేతమయ్యాయని, తర్వాత అధికారంలోకి వచ్చాయని పిచ్చి లాజిక్‌ను పవన్ తెరపైకి తెచ్చారు. నిజానికి ఈ లెక్కల్లో పెద్ద తప్పిదాలే ఉన్నాయి. బీఆర్ఎస్ ఉమ్మడి రాష్ట్రంలో టీఆర్ఎస్ గా ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. ఉమ్మడి రాష్ట్రంలో బలమైన కాంగ్రెస్, టీడీపీలను ఎదుర్కొనాలంటే తన శక్తి చాలదు. సెంటిమెంట్‌తో కొట్టాలి. అంతేకాదు. ప్రత్యేక రాష్ట్ర సాధనను శాసనసభ, అటు పార్లమెంటులో వినిపించాలి. అందుకే ఒకసారి కాంగ్రెస్‌తోనూ, మరొకసారి టీడీపీతోనూ కేసీఆర్ పొత్తు పెట్టుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక ఢిల్లీ రాష్ట్రంలో ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుందని అధికారంలోకి వచ్చిందన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ మూడు సార్లు అధికారంలోకి వచ్చింది. పంజాబ్‌లోనూ ఒంటరిగానే పోటీ చేసి పవర్‌ను చేజిక్కించుకుంది. అంతే తప్ప ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదు. ఇక తృణమూల్ కాంగ్రెస్ కూడా పశ్చిమ బెంగాల్‌లో బలమైన కమ్యునిస్టులను, కాంగ్రెస్‌లతో పోరాడి మూడు సార్లు అధికారంలోకి వచ్చింది. అది కూడా ఎవరితో పొత్తుకు దిగలేదన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. కేవలం నాయకత్వం పటిష్టంగా ఉండటం, క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోగలిగితే అధికారం దానంతట అదే వస్తుంది. ముఖ్యంగా ప్రజల్లోనూ, క్యాడర్‌లోనూ విశ్వాసం కలిగించాలి. అదే పవన్ కల్యాణ్‌లో లోపం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.. చివరకు బద్ధ శత్రవులైన బీఎస్పీ, ఎస్పీ కలిసినా కూడా ప్రజలు వారికి జై కొట్టలేదు. అంతెందుకు వందేళ్లకు పైగానే చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ పొత్తులు పెట్టుకునే ఈ స్థితికి వచ్చిందనే వారు కూడా లేకపోలేదు. ఇవన్నీ గమనించకుండా ఏదో రెండు ఉదాహరణలు చెప్పేసి పవన్ కల్యాణ్ తాను పొత్తు పెట్టుకోవడం మంచిదన్న అభిప్రాయాన్ని క్యాడర్‌పై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నది ఇట్టే అర్థమవుతుంది. పొత్తు పెట్టుకోవడం తప్పు కాదు. రాజకీయాల్లో అది సహజమే. కానీ క్యాడర్‌ను తప్పు దోవ పట్టించేలా తప్పుడు ఉదాహరణలు చెప్పి సైడ్ ట్రాక్ పట్టించాలనుకోవడమే ఆయన చేస్తున్న తప్పిదం. ఇవన్నీ ఇప్పటికైనా తెలుసుకుని ముందు పార్టీ బలోపేతానికి కృషి చేయడం మంచిదన్న కామెంట్స్ వెలువడుతున్నాయి.

# మరో రెండు వారాలు... మంటలే



అదిలాబాద్, మే 18, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఇక మధ్యాహ్న సమయంలో అయితే అడుగు బయట పెట్టాలంటనే జనాలు జంకుతున్నారు. నిప్పుల కొలిమిలో కాలు పెట్టినట్లుగా ఫీలవుతున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం ఎవరూ బయటకు రావడం లేదు. గత వారం రోజులుగా రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురై బుధవారం ఒక్కరోజే ఇద్దరు చనిపోయారు. దాదాపు 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రం అవుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మే 31వ తేదీ వరకు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకోలేక జనాలు భయంతో ఇంట్లోనే ఉండిపోతున్నారు. ముఖ్యంగా జంట నగరాల్లోని రోడ్లన్నీనిర్మానుష్యంగా మారిపోయాయి. రోజురోజుకూ ఎండ తీవ్రత మరింత పెరుగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ఎప్పుడూ రద్దీగా ఉండే గ్రేటర్ రోడ్లు కూడా వాహనదారులు లేక వెలవెలబోతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, ఈశాన్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు అవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి వేడి వాతావరణంతో పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వివరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని గరిష్ట ఉష్ణోగ్రతల్లో 2 నుంచి 3 డిగ్రీల పెరుగుదల ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వడదెబ్బ తాకి బుధవారం రోజు ఇద్దరు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో మత్స్యకారుడు 30 ఏళ్ల పెసర రాజు స్థానిక పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వడదెబ్బకు గురయ్యాడు. గమనించిన స్థానికులు ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో ఘటనలో వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్లకు చెందిన పావని కూలీ పనులకు వెళ్లి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. 28 ఏళ్ల వయసున్న ఆమె.. ఎండ తీవ్రత తట్టుకోలేక వాంతులు, విరేచనాలు చేసుకుంది. ఆ తర్వాత ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయింది. అలాగే మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని గున్నెపల్లి శివారులో వ్యవసాయ మోటార్ల కోసం ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ బుధవారం ఎండ తీవ్రతకు ఇన్సులేటర్ పగిలి లీకై మంటలు చెలరేగాయి. విద్యుత్ సిబ్బంది వచ్చే సరికే ట్రాన్స్ ఫార్మర్ పూర్తిగా కాలిపోయింది. అలాగే జగిత్యాల జిల్లా కోరుట్ల శివారులో జాతీయ రహదారిపై ఓ కారు దగ్ధం అయింది. కోరుట్ల వైపు వస్తుండగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏసీలో మంటలు రావడం గుర్తించిన డ్రైవర్ వెంటనే బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాడు. క్షణాల్లోనే మంటలు ఉవ్వెతున ఎగిసి కారును చుట్టుముట్టాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలు ఆర్పేశారు.

# రాజగోపురం నిర్మాణంనకు విరాళాలు

కౌతాళం మండలంలోని ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్నస్వామి దేవస్థానం రాజగోపురం కొరకు నంద్యాల వాస్తవ్యులు వీరేశ్ కుమార్, వారి తల్లిదండ్రులు లేట్ తాండ్రపాటి కృష్ణమూర్తి మరియు టి రామచంద్రమ్మ పేరు మీద రూ. 100,000 చెక్కు రూపంలో శుక్రవారం విరాళంగా అందజేశారు.మరియు

కర్నూలు వాస్తవ్యులు నాగేంద్రప్రసాద్ 2 లక్షల రూపాయలు చెక్కు రూపంలో ఆలయ అధికారులు అందించారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్ మరియు శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో శివపుత్ర స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే అధికారులు ఆకస్మిక తనిఖీలు

**10 మంది అనధికార విక్రేతలకు రూ. 50,000/-లు జరిమానా**

**సిబ్బందిని అభినందించిన సీడీసీఎం వి. రాంబాబు**

ఏలూరు, దక్షిణ మధ్య రైల్వే కమర్షియల్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఏలూరు రైల్వే స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఆహార పదార్థాలు, అనధికార విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వచారు. తనిఖీలలో 10 మంది అనధికార విక్రయదారులను గుర్తించి రూ.50,000/- జరిమానా వసూలు చేశారు. అనధికారిక వ్యాపారులు, అనధికారిక విక్రయాలు మరియు అనధికారిక ఆహార ఉత్పత్తుల విక్రయం మరియు స్టేషన్లలో ఆమోదించబడని ఆహార పదార్థాల అమ్మకాల నిషేధం తనిఖీల ముఖ్య లక్ష్యం. ఏలూరులో తనిఖీల సందర్భంగా, క్యాటరింగ్ స్టాల్స్, ఫుడ్ యూనిట్లను వాణిజ్య శాఖ అధికారులు డ టిక్కెట్ చెకింగ్ స్క్వాడ్‌లు తీవ్రంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా, అన్ని స్టాల్స్ మరియు ప్రధాన యూనిట్లలో సరఫరా చేయబడిన భోజనం, స్నాక్స్ నాణ్యతను అధికారులు తనిఖీ చేసి సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు. ఏలూరులో తనిఖీల్లో ఆహార పదార్థాలను విక్రయిస్తున్న 10 మంది అనధికార విక్రయదారులను అధికారులు పట్టుకుని రూ. 50,000 లభించింది. అదనపు చార్జీలు వసూలుచేస్తున్నట్లు గుర్తించిన విక్రేతలకు కూడా జరిమానా విధించబడింది మరియు తనిఖీ సమయంలో కౌన్సెలింగ్ చేయబడింది. డ్రైవ్‌లో భాగంగా, అధికారులు ఉపయోగించిన ప్యాకేజింగ్ మెటీరియల్‌లు, పరిశుభ్రత పరిస్థితులు, గడువు తేదీ, వెండింగ్ పర్మిట్ల లభ్యత, స్టాల్స్‌లో విక్రేతల మెడికల్ సర్టిఫికేట్‌లను కూడా తనిఖీ చేశారు. అన్ని స్టాల్స్‌లో వెయిటింగ్ స్కేల్ మరియు క్యాలిబ్రేటెడ్ మెజరింగ్ గ్లాస్ లభ్యతను కూడా తనిఖీ చేశారు.

# భారీగా దొరికిన కర్నాటక టెట్రా ప్యాకెట్లు

**అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి**

కౌతాళం ,అతిక్రమిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి సిఐ ఎరిషవలి పేర్కొన్నారు శుక్రవారం భారీగా కర్ణాటక మద్యం సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని కేసు నమోదు చేశారు. సిఐ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఉత్తర్వుల మేరకు, కౌతాలం ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తన సిబ్బంది వీరేష్, నరేంద్ర,హుస్సేన్ బాష, విరభాస్కర్, మరియు రంగన్న ల సహాయంతో ఉదయం సుమారు 6.30 గంటలకు వల్లూర్ గ్రామము శివారున గల తుంగభద్ర నది ఒడ్డున కోసిగి గ్రామానికి చెందిన తోవి వినోద్ కుమార్, కుప్పగల్ శీను, నడిగేరి రాజు కర్ణాటక రాష్ట్రంలోని మాన్విలోని వైన్ షాప్ ల నుండి కర్ణాటక మద్యాన్ని తక్కువ రేటుకు కొనుక్కొని నది ఆవలి వైపు నుండి ఒక తెప్ప సహాయంతో నది ఈ వైపునకు తెచ్చుకొని రెండు మోటార్ సైకళ్ళ పై వేసుకొని చుట్టుపక్కల గ్రామాల వారికి హోల్ షేల్ గా అమ్ముకుందామని పోతుండగా పై ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న ఈ బాక్స్ లు ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా పాకెట్లు ఆడి 90 ఎంఎల్ (బినీబిజీశ్రీ 6,144 జూజీఙఎవబిబ) లను, రెండు మోటార్ సైకళ్ళను మరియు ఒక రియల్ మి సి 12 సెల్ ఫోన్ మరియు ఒక తెప్పను కేసు తదుపరి చర్య నిమిత్తం స్వాదీన పరుచుకోవడమైనది కావున ఎవరైనా కర్ణాటక మద్యం అమ్మినా, తరలించినా, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొన బడును..మొత్తం 64 బాక్స్‌లు ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లు ఒక్కొక్కటి 90 ఓఐవాటి ఒరిజనల్ కాస్ట్ రూ 3,50,000/-మార్కెట్ విలువ ప్రకారం: రూ: 6,00,000/-రెండు మోటార్ సైకిళ్ళు: బజాజ్ డిస్కవర్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 38వ.వర్ధంతి ఘననివాళి

**సీపీఎం నాయకుడు కిల్లో సురేంద్ర**

అరకులోయ ,పుచలపల్లి సుందరయ్య చూపిన బాట లో ప్రతి ఒక్కరు నడవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిల్లో సురేంద్ర అన్నారు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సుందరయ్య చిత్రపటానికి అరకులోయ గిరిజన సంఘం భవనంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సురేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టు పోరాట యోధుడు దళితులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటానికి ముఖ్య భూమిక పోషించారు సుందరయ్య నెల్లూరు జిల్లా

అలగాను పాడు గ్రామం లో భూస్వామ్య కుటుంబం లో జన్మించారు అంటరానితనాని వ్యతిరేకంగా ఆర్థిక సమానత్వం కోసం పోరాడి పేదలకు లక్షలాది ఎకరాల భూమిపంచారని శాసనసభ్యుడు పార్లమెంట్ సభ్యుడుగా ప్రజలకు సేవలు అందించలన్నారు తన యావదాస్తిని ప్రజలకు పంచారని ఆయన ఆశయ సాధన కోసం నేడు కేంద్ర, ప్రభుత్వం మతోన్మాదం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి మనం కూడ సమసమాజం కోసం పాటుపడాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు ప్రజలను ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరరావు ఐద్వా గిరిజన మహిళా సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు వివి జయ గిరిజన మహిళ సంఘం నాయకురాలు జి సన్యాసమ్మ సిపిఎం పార్టీ మండల నాయకులు కె మగ్గన్న గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న తదితరులు పాల్గొన్నారు

# దుమ్మురేపుతున్న లగ్జరీ కార్ల అమ్మకం



ముంబై, మే 19, (న్యూస్ పల్స్) భారతదేశంలో వాహనాలను కొనుగోలు చేసే కస్టమర్లు లగ్జరీ కార్లను కొనుగోలు చేయడానికి చాలా ఆసక్తిని చూపుతున్నారు. ఇది మాత్రమే కాకుండా దీని కోసం వారు సగటు ధర కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నారు.గ్లోబల్ మార్కెట్ రీసెర్చ్ సంస్థ జాటో డైనమిక్స్ ప్రకారం, భారతదేశంలో లగ్జరీ వాహనాల ధర ఐదేళ్లలో గరిష్ట స్థాయికి చేరుకుంది. రూపాయి విలువ పతనంతో పాటు సరుకు రవాణా, ఇన్‌పుట్ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణం. లగ్జరీ వాహనాల వార్షిక సగటు 38 శాతం పెరిగింది. 2018లో ఇది రూ. 58 లక్షలు కాగా, 2023లో మొదటి నాలుగు నెలల్లోనే రూ. 80 లక్షలుగా నమోదైంది. లగ్జరీ కార్లను కొనుగోలు చేసే చాలా మంది కస్టమర్‌లు టాప్ ఎండ్ వేరియంట్‌లను కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.ఏడాది మొదటి నాలుగు నెలల్లో సగటు రిటైల్ ధరలో తగ్గుదలని చూసిన మొదటి కంపెనీగా ఆడి ఇండియా నిలిచింది. గత ఏడాది ఇదే కాలంలో ఆడీ సగటు రిటైల్ ధర రూ. 65 లక్షలు కాగా, ఈ ఏడాది కొంత లోటుతో రూ.63 లక్షలుగా ఉంది. భారతీయ ఆటో మార్కెట్‌లోని ప్యాసింజర్ వాహనాల విభాగంలో సెడాన్‌లు, ఖరీదైన వాహనాలు ప్రస్తుతం ఎంట్రీ లెవల్ వాహనాల కంటే మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయి.ల్యాండ్ రోవర్ వాహనాలు అన్ని ఆటోమొబైల్ కంపెనీలలో అత్యుత్తమ వార్షిక సగటును కలిగి ఉన్నాయి. అంటే ఏడాది మొదటి నాలుగు నెలల్లోనే రూ. 1.36 కోట్ల సగటును ల్యాండ్ రోవర్ సాధించింది. కాగా 2018లో ఇది రూ. 85.69 లక్షలుగా. తక్కువ వాహన విక్రయాలు ఉన్నప్పటికీ కంపెనీ సగటు రిటైల్ ధరలో మాత్రం పెరుగుదల నమోదు చేసింది. 2021లో కంపెనీ 1,954 యూనిట్లను విక్రయించగా... 2022లో 1,523 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఇటీవల నిర్వహించిన ఆటోమేకర్స్ 2023 వార్షిక సమావేశంలో భవిష్యత్తులో రానున్న రెండు కొత్త ఎలక్ట్రిక్ వాహనాల గురించి సమాచారం ఇచ్చారు. టెస్లా కొత్త డిజైన్ కారుపై పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ రెండు వాహనాలు సాంకేతికత పరంగా ప్రస్తుతం ఉన్న వాహనాల కంటే మెరుగ్గా ఉంటాయి. ఎలాన్ మస్క్ ఈ వాహనాల గురించి సమాచారం ఇస్తున్న సమయంలోనే అతని వెనుక స్క్రీన్‌పై ఒక వాహనం టీజర్ ప్రొజెక్ట్ చేశారు. ఇది హ్యాచ్‌బ్యాక్ అని భావిస్తున్నారు. దీని గురించి ఎలాన్ మస్క్ కొంతకాలం క్రితమే ప్రకటించారు.ఎలాన్ మస్క్ కొత్త ఎలక్ట్రిక్ కారుకు సంబంధించి బిల్డింగ్ అనే పదాన్ని ఉపయోగించారు. దీని కారణంగా ఎలాన్ మస్క్ కంపెనీ ప్రస్తుతం ప్రొడక్షన్ వెర్షన్‌ను సిద్ధం చేయడం ద్వారా ప్రోటోటైప్‌ను సిద్ధం చేస్తుందని భావిస్తున్నారు.మార్చిలో ఇన్వెస్టర్ డే సందర్భంగా కంపెనీ లైనప్‌లోని అన్ని వాహనాలతో పాటు రెండు కొత్త మోడళ్ల ఫోటోలను విడుదల చేయడం ద్వారా టెస్లా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇందులో ఒక వాహనం డిజైన్ వ్యాన్ ఆకారంలో ఉంటుంది. మరొకటి సెడాన్ లేదా హ్యాచ్‌బ్యాక్ వంటిది. ఈ రెండు వాహనాలు చాలా పొదుపుగా ఉంటాయని భావిస్తున్నారు. తద్వారా కంపెనీ గరిష్ట యూనిట్లను విక్రయించగలదు. ఎలాన్ మస్క్ తెలుపుతున్న దాని ప్రకారం ఈ రెండు వాహనాలు ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ యూనిట్లు తయారయ్యే అవకాశం ఉంది.

# స్నేహితురాలిని హగ్ చేసుకుని ఆపై కాల్చి చంపిన విద్యార్థి.. అనంతరం ఆత్మహత్య



లక్నో: తోటి విద్యార్థిని అయిన స్నేహితురాలిని హగ్ చేసుకున్న ఒక విద్యార్థి ఆపై పిస్టల్‌తో కాల్పులు జరిపి ఆమెను హత్య చేశాడు. అనంతరం అతడు కూడా గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో (జొనీతిటజీ వాష్ట్రనీనీబితినిణ) ఈ సంఘటన జరిగింది. శివ్ నాడార్ యూనివర్సిటీ క్యాంపస్‌లో బీఏ సోషియాలజీ మూడో ఏడాది చదువుతున్న 21 ఏళ్ల అనుజ్ సింగ్ గురువారం మధ్యాహ్నం 1.30 గంటలకు డైనింగ్ హాల్ బయట స్నేహితురాలైన స్నేహ చౌరాసియాను కలిశాడు. అక్కడ వారిద్దరూ కౌగిలించుకుని ముద్దు పెట్టుకున్నారు. ఆ తర్వాత అనుజ్ ఒక గిఫ్ట్ ప్యాక్‌ను ఆమెకు ఇచ్చాడు. అయితే ఆ గిఫ్ట్‌ను తీసుకునేందుకు స్నేహ నిరాకరించింది. దీంతో ఉన్నట్టుండి అనుజ్ పిస్టల్ తీసి మొదట ఆమె కడుపుపై కాల్పులు జరిపాడు. ఈ నేపథ్యంలో అతడ్ని ప్రతిఘటించేందుకు ఆమె ప్రయత్నించింది. అయితే అనుజ్ మరోసారి కాల్పులు జరుపగా ఆమె కిందపడిపోయింది. ఆ తర్వాత అతడు బాయ్స్ హాస్టల్‌కు పరుగుతీశాడు. తన రూమ్‌కు వెళ్లి గన్‌తో తలపై కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి ముందు 'నా సూసైడ్ నోట్' పేరుతో యూనివర్సిటీ గ్రూప్‌లో ఒక నోట్‌ను పోస్ట్ చేశాడు.కాగా, తీవ్రంగా గాయపడి రక్తం మడుగుల్లో పడి ఉన్న స్నేహాను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనుజ్ రూమ్‌లోని పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు అనుజ్, స్నేహ మధ్య ఏడాదిన్నరగా స్నేహ సంబంధాలున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే గత ఏడాది డిసెంబర్ నుంచి వారి మధ్య విభేదాలు రావడంతో తరచుగా గొడవ పడుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ నెల 17 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చారని, అయితే వారిద్దరూ క్యాంపస్‌లో ఉండగా ఈ సంఘటన జరిగినట్లు చెప్పారు.కాగా, డైనింగ్ హాల్ వద్ద ఉన్న సీసీటీవీలో రికార్డైన ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అలాగే అనుజ్‌కు గన్ ఎక్కడి నుంచి వచ్చింది, క్యాంపస్‌లోకి ఎలా తీసుకువచ్చాడు అన్నదానిపై ఆరా తీస్తున్నారు. ఇద్దరి విద్యార్థుల మరణం గురించి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ షాకింగ్ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాయవతి ప్రారంభించేసింది

లక్నో, మే 19, (న్యూస్ పల్స్)బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి పార్టీ అభ్యర్థులు యుపీలోని అన్ని లోక సభ స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. యుపిలో మొత్తం 80 స్థానాలు ఉన్నాయి. యూపీలో సమాజ్ వాది పార్టీ బలమైన పార్టీ. కాన్షీ రాం బతికున్నప్పుడు యూపీ రాజకీయాలను మలుపు తిప్పారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అధికారంలో ఉండే రాజకీయాలు కాన్షీ రాం దెబ్బకు పలాయనం చిత్తగించాయి. ప్రస్తుతం ఆమె వారసురాలు కుమారి మాయావతి ఇక్కడ చక్రం తిప్పుతున్నారు. వోట్ హమారా రాజ్ తుమారా నహీ చలేగా అనేది మాయావతి ప్రస్తుతం ఇచ్చిన స్లోగన్. అంటే రాజ్యం మాది. అధికారం మీది అనేది నడవదు అని ఆమె పిలుపునిస్తున్నారు. ఇటీవలె జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అక్రమాలకు పాల్పడిందని ఈ ఎన్నికల్లో ప్రజలు బిఎస్పీకి వోటు వేస్తారని మాయావేస్తారని మాయావతి ధీమా వ్యక్తం చేస్తున్నారు. లోకసభ ఎన్నికల్లో బిఎస్పీ యుపీలో బిఎస్పీ మొత్తం 80 స్థానాలకు గాను 10 స్థానాలను కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది. బిజెపి 62 స్థానాలను కైవసం చేసుకుంని మొదటి స్థానంలో నిలిచింది. సమాజ్ వాది పార్టీ 5 స్థానాలు కైవసం చేసుకుని మూడో స్థానంలో ఉంది. కాంగ్రెస్ ఒక్క స్థానం చేజిక్కించుకోగా మిగతా స్థానాలను ఇతర పార్టీలు కైవసం చేసుకున్నాయి.

# రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో వెళ్లి.. అనారోగ్యంతో ఎవరెస్ట్ బేస్‌క్యాంప్ వద్ద భారత పర్వతారోహకురాలి మృతి

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ఆసియాలోనే తొలి మహిళగా రికార్డు సృష్టించాలనుకున్న ఓ భారత పర్వతారోహకురాలి ఆశలు మధ్యలోనే ఆవిరైపోయాయి. అనారోగ్యం కారణంగా మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లో విన్యాసాల సమయంలో ఆరోగ్యం క్షీణించి ప్రాణాలు కోల్పోయింది.భారత్‌కు చెందిన సుజానే లియోపోల్డినా జీసస్ అనే పర్వతారోహకురాలు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతోంది. దీంతో ఆమెకు వైద్యులు పేస్‌మేకర్ అమర్చారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలన్నది ఆమె కల. ఇందులో భాగంగానే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శిఖరాన్ని ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బేస్‌క్యాంప్ వద్ద సాధారణ విన్యాసాల్లో ఆమె కనీసవేగాన్ని అందుకోలేక ఇబ్బంది పడింది. దీంతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని అధికారులు ఆమెను కోరారు.అయినా వారి మాటలను ఆమె లెక్కచేయలేదు. ఎవరెస్ట్ ఎక్కేందుకు అన్ని అనుమతులు తెచ్చుకున్నానని.. వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే తన ప్రయాణాన్ని కొనసాగించింది. బేస్ క్యాంప్ నుంచి 5,800 మీటర్ల ఎత్తుకు ఎక్కిన తర్వాత ఆమె ఆరోగ్యం సహకరించలేదు. దీంతో బలవంతంగా ఆమెను సోలుఖుంబు జిల్లాలోని లుక్లా పట్టణంలో గల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయినట్లు నేపాల్ పర్యాటక శాఖ డైరెక్టర్ యువరాజ్ ఖతివాడ తెలిపారు.



# కామపిశాచి అంటూ ఎమ్మెల్యే దుర్గయ్యపై ఫ్లెక్సీలు

హైదరాబాద్ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై హైదారాబాద్ లో బ్యానర్లు వెలసాయి. వివిధ ఆరోపణ లతో అరిజన్ డెయిరీ పేరుతో బ్యానర్లు ఫ్లెక్సీలు కనిపించాయి. బీ ఆర్ ఎస్ భవన్, పలు మీడియా సంస్థల కార్యాలయాల సమీపంలో ఫ్లెక్సీలను కట్టారు. దాంతో పాటు హైదరాబాదులో పలు చౌరస్తాలో లలో ఫ్లెక్సీలు కలకలం రేపాయి.

# ముగ్గురు నిరసనకారుల్ని ఉరి తీసిన ఇరాన్



టెహ్రాన్: మరణ దండన ఎదుర్కొంటున్న ముగ్గురు నిరసనకారుల్ని ఇరాన్ అధికారులు ఇవాళ ఉరి తీశారు. గత ఏడాది దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగిన విషయం తెలిసిదే. ఆ నిరసన ప్రదర్శల్లో పాల్గొన్న ముగ్గురికి మరణశిక్షను విధించారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్ఫాహన్ నగరంలో జరిగిన కాల్పుల ఘటనతో లింకు ఉన్నట్లు ఆ ముగ్గురిపై ఆరోపణలు ఉన్నాయి. ఆ కాల్పుల్లో ముగ్గురు సెక్యూర్టీ సిబ్బంది చనిపోయారు.అయితే ఉరి తీసిన ముగ్గురిపై సరైన రీతిలో విచారణ జరగలేదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది. విచారణ పేరుతో వాళ్లను చిత్రహింస పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. డిసెంబర్ నుంచి మరో నలుగురు నిరసనకారుల్ని ఇరాన్ ఉరి తీసిన విషయం తెలిసిందే.హిజాబ్ ధరించలేదని 22 ఏళ్ల మాషా అమినిని ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఆ మహిళ పోలీసు కస్టడీలో మరణించింది. ఆ కుర్దిష్ మహిళ మృతిని ఖండిస్తూ.. గత సెప్టెంబర్‌లో ఇరాన్‌లో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం అయ్యాయి.మజిద్ ఖజేమి, సలేహ్ మిర్‌హషమీ, సయ్యిద్ యాకూబీలను ఇవాళ ఉరి తీశారు.

# ముంబై విమానాశ్రయంలో రూ.2.28 కోట్ల విలువైన బంగారం పట్టివేత



ముంబై: ముంబై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. మస్కట్ నుంచి ముంబై ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈక్రమంలో ఓ వ్యక్తివద్ద 4.2 కిలోల బంగారాన్ని అధికారులు గుర్తించారు. దాని విలువ రూ.2.28 కోట్లు ఉంటుందని చెప్పారు. బంగారాన్ని పొడిగా మార్చి పాయింటు లోపల, లోదుస్తులు, మోకాలికి ధరికి క్యాప్‌ల్లో తరలిస్తున్నాడని తెలిపారు. విచారణ నిమిత్తం నిందితుడిని తమ ఆదీనంలోకి తీసుకున్నామని చెప్పారు.కాగా, గత నెలలో ముంబై ఎయిర్‌పోర్టులో విదేశీ సిగరేట్లను అక్రమంగా తరలిస్తున్నందుకుగాను 55 కేసులు నమోదుచేసినట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. మొత్తం 9,36,700 సిగరెట్లను సీజ్ చేశామని తెలిపారు. వాటి విలువ రూ.41 లక్షలు ఉంటుందన్నారు.

# వెయ్యిలోపే కొత్త కేసులు.. 9 వేలకు దిగొచ్చిన యాక్టివ్ కేసులు



భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి అదుపులోనే ఉంది. గత కొన్ని రోజులుగా రోజూవారి కొత్త కేసులు వెయ్యి లోపే నమోదవుతున్నాయి. తాజాగా కొత్తగా 800 మంది కరోనా వైరస్ బారిన పడ్డారు. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల నుంచి శుక్రవారం ఉదయం 8 గంటల వరకు 1,35,873 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 865 కొత్త కేసులు బయటపడ్డాయి.తాజా కేసులతో మొత్తం కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,49,84,923కి చేరింది. ప్రస్తుతం దేశంలో 9,092 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. మహమ్మారి నుంచి ఇప్పటి వరకు 4,44,44,013 మంది కోలుకున్నారు. గత 24 గంటల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మొత్తం కొవిడ్ మరణాల సంఖ్య 5,31,818కి ఎగబాకింది.ఇక ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. రివకరీ రేటు 98.79 శాతంగా, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 220.66 కోట్ల ( 220,66,95,872) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది.

# వరదలతో అతలాకుతలమవుతున్న ఇటలీ.. 13 మంది మృతి

ఉత్తర ఇటలీని వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్షాలు కురుస్తుండటంతో అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్తర ఇటలీలో నదులు పొంగిపొర్లుతుండటంతో పట్టణాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరదల కారణంగా ఇప్పటి వరకు అక్కడ 13 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. కేవలం 36 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో వార్షిక వర్షపాతంలో సగం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.వరదల కారణంగా భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఎమిలియ-రొమగ ప్రాంత అధ్యక్షుడు స్టెఫానో బోనాసిని తెలిపారు.



ఈ వరదలు ముఖ్యంగా వ్యవసాయాన్ని దెబ్బతీసినట్లు చెప్పారు. 'ఇలాంటి పరిస్థితిని ఇంతకు ముందెన్నడూ చూడలేదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అసాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. అందుకే విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాం' అని అన్నారు.మీడియా నివేదికల ప్రకారం.. ఈ వరదలకు సుమారు 5 వేల ఎకరాలకుపైగా పంట పొలాలు నీట మునిగాయి. కుండపోతగా కురుస్తున్న వర్షాలకు ఎమిలియ రొమగ ప్రాంతంలో 300 పైగా కొండ చరియలు విరిగిపడ్డాయి. సుమారు 23 నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదల కారణంగా దాదాపుగా 400 రోడ్లు దెబ్బతిన్నాయి. సుమారు 10వేల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. మరోవైపు వరదల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు పాక్షికంగా విద్యుత్‌ను పునరుద్ధరించినప్పటికీ.. సుమారు 27,000 మంది ప్రజలు ఇంకా అంధకారంలోనే ఉన్నారు

# సౌండ్ పొల్యూషన్ సైలెన్సర్ వాడితే కఠిన చర్యలు

**సిపి ఎల్ సుబ్బరాయుడు**

కరీంనగర్ పొల్యూషన్‌కు కారణమయ్యే సైలెన్సర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ ?సీపీ ఎల్.సుబ్బరాయుడు హెచ్చరించారు. శుక్రవారం కమిషనరేట్??ఆవరణలో సౌండ్?ఎక్కువ వచ్చే సైలెన్సర్లు బిగించుకున్న వాహనదారులు, మెకానిక్‌లు, డ్రంకెన్?డ్రైవ్‌లో పట్టుబడినవారికి కౌన్సెలింగ్?నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎక్కువ సౌండ్?వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించే మెకానిక్‌లపై కేసులు పెడతామని హెచ్చరించారు. అనంతరం ఎక్కువ సౌండ్?వచ్చే సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్.శ్రీనివాసు, ఎం.భీంరావు, ఏసీపీలు బి.విజయ్ కుమార్, సి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారుమహిళల రక్షణలో షీటీంలు కీలకం మహిళలు, విద్యార్థినుల రక్షణలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ సీపీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. షీటీంలో పనిచేస్తున్న వివిధ స్థాయిలకు చెందిన పోలీసులకు సీపీ నగదు రివార్డులను అందజేసి సత్కరించారు...

# మెటాలో మరో 6,000 మంది ఉద్యోగుల తొలగింపు?

ప్రపంచ వ్యాప్తంగా పలు టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా మరోసారి వేలాది మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు తెలుస్తోంది.అమెరికన్ మీడియా సంస్థ 'వోక్స్' నివేదిక ప్రకారం.. తొలగింపులపై మెటా గ్లోబల్ అఫైర్స్ ప్రెసిడెంట్ నిక్ క్లెగ్ సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లు పేర్కొంది.ఉద్యోగుల ఉద్వాసనపై వెలుగులోకి వచ్చిన నివేదికల ఆధారంగా మెటా వచ్చే వారంలో 6 వేల మందిపై వేటు వేయనుంది. ఇప్పటికే గత ఏడాది నవంబర్‌లో 11వేల మందిని, ఈ ఏడాది మార్చిలో 4వేల మందికి పింక్ స్లిప్‌లు జారీ చేసింది. మే నెలలో 6 వేల మందిని ఇంటికి సాగనంపనుంది.ఈ సందర్భంగా, మెటా గ్లోబల్ అఫైర్స్ ప్రెసిడెంట్ నిక్ క్లెగ్ మాట్లాడుతూ.. వచ్చే వారం థర్డ్ వేవ్ ప్రారంభం కానుంది. ఇది నా సంస్థలోని బిజినెస్ టీమ్‌లతో సహా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుంది'అని క్లెగ్ చెప్పారు. ఆందోళన, అనిశ్చితి సమయం ఇది. వాస్తవానికి, ప్రతి ఒక్కరూ ఆ అనిశ్చితితో ఇబ్బంది పడుతున్నప్పటికీ మీ పనితీరు అమోఘం అంటూ ఉద్యోగులపై ప్రశంసలు కురిపించారు.


# భుజం నొప్పి తట్టుకోలేకపోతున్నారా? ఇదిగో మీకు ఓ సులభమైన మార్గం.. ఇలా చేయండి...



భుజం నొప్పి చాలా సాధారణం మరియు అనేక కారణాలను కలిగి ఉంటుంది. నొప్పి కండరాలు, స్నాయువులు మరియు స్నాయువులలో ఉద్రిక్తత వలన సంభవించవచ్చు. ఘనీభవించిన భుజం, పించ్డ్ నరం లేదా ఒత్తిడికి గురైన కండరాలు నొప్పిని కలిగిస్తాయి. తక్కువ కాల్షియం తీసుకోవడం కూడా సమస్యలను కలిగిస్తుంది. మీకు దీర్ఘకాలిక భుజం నొప్పి ఉంటే, మీరు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఈ రోజుల్లో, భుజం నొప్పి వృద్ధులను మాత్రమే కాకుండా అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుంది. ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంతో భుజం నొప్పి అనేది జీవనశైలి వ్యాధిగా మారింది. కారణాలురాంగ్ పొజిషన్లలో నిద్రించే వారు భుజాలపై ఒత్తిడి కారణంగా భుజం నొప్పికి గురవుతారు. రాత్రంతా ఒకే భంగిమలో పడుకోవడం వల్ల కూడా ఇది రావచ్చు. స్లీపింగ్ కూడా సమస్యలను కలిగిస్తుంది మరియు నొప్పిని కలిగిస్తుంది. బరువైన వస్తువును ఎక్కువసేపు ఆకస్మికంగా ఎత్తడం వల్ల కూడా నొప్పి వస్తుంది. ఋతువులు కూడా ఒక కారణం కావచ్చు, ఎందుకంటే కొంతమందికి శీతాకాలంలో భుజం నొప్పి వస్తుంది. వ్యాయామంభుజం నొప్పికి ఇక్కడ కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి: ఉమ్మడి ఉద్యమం యొక్క స్థిరీకరణభుజం నొప్పి ఉన్న వ్యక్తులు భుజం కీలు సాధారణ స్థాయి కదలికను కలిగి ఉండేలా చూసుకోవాలి. భుజం నొప్పి ఉన్నవారు ఉదయాన్నే వ్యాయామం చేయాలి. రబ్బరు బంతిని పిండడం సాధన చేయడం మంచి పరిష్కారం. పైల్స్ సమస్యా? ఇది ఒక్కటి చాలు..మీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది....పైల్స్ సమస్యా? ఇది ఒక్కటి చాలు..మీ సమస్యను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది....వేడి నీళ్ళ స్నానంవేడి స్నానం భుజం నొప్పికి చాలా ఉపశమనం కలిగిస్తుంది. వాష్‌క్లాత్‌ను గోరువెచ్చని నీటిలో నానబెట్టి నొప్పి ఉన్న ప్రదేశంలో ఉంచండి. ఇది నొప్పిని తగ్గిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యం మెరుగుపడాలంటే ఈ పండ్లు తినాల్సిందే..పసుపుపసుపులో అద్భుతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎలాంటి నొప్పినైనా నయం చేయవచ్చు. భుజం నొప్పి ఉన్నవారు పసుపును పాలలో కలిపి తింటే ఉపశమనం కలుగుతుంది. అల్లం పొడిపొడి అల్లం పొడిని తీసుకోవడం వల్ల అనేక రకాల నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. పొడి అల్లం పొడిని ప్రధాన పదార్థంగా తయారుచేసిన అల్లం పొడి భుజం నొప్పికి అద్భుతమైన ఔషధం. ఎప్సోమ్ ఉప్పుఎప్సమ్ సాల్ట్ తినడం వల్ల భుజం నొప్పికి గ్రేట్ రెమెడీ. దీనిని మరో విధంగా కూడా ఉపయోగించవచ్చు. ఎప్సమ్ సాల్ట్‌ను నీటిలో వేసి మరిగించి, అందులో గుడ్డను ముంచి, ప్రభావిత ప్రాంతంలో మసాజ్ చేయడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. జాజికాయజాజికాయ పొడి శోథ నిరోధక స్వభావాన్ని కలిగి ఉన్నందున ఇది ఉత్తమ నివారణ. జాజికాయ పొడిని పాలలో కలిపి తీసుకుంటే నొప్పి తగ్గుతుంది. దాల్చిన చెక్క పొడి మరియు తేనెను కొద్దిగా నీటిలో కలిపి కూడా తీసుకోవచ్చు. తక్షణ ఉపశమనం కోసం దీన్ని తినండి. గసగసాల10 గ్రాముల గసగసాలకు 10 గ్రాములు లేదా ఒక చెంచా పంచదార కలిపి తినండి. ఇలా తినడం వల్ల భుజం నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అదేవిధంగా దీంట్లోంచి 5 గ్రాముల గసగసాలు తీసుకుని పాలలో కలుపుకుని తాగవచ్చు. వామ్ వామ్ పాటు ఆవాల నూనెను తీసుకోవడం వల్ల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. బ్యాగ్‌లో కొన్ని ఓమ గింజలను నింపి, బ్యాగ్‌ని వేడి చేసి భుజం నొప్పి ఉన్న చోట అప్లై చేయడం వల్ల కూడా నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పటిక నీటిలో పటిక మరియు పంచదార కలిపి నొప్పి ఉన్న ప్రదేశంలో అప్లై చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. కొందరు పటిక పొడిని మాత్రమే వాడతారు మరియు భుజాల వంటి కీళ్ల నొప్పులపై రుద్దుతారు. వెల్లుల్లి వెల్లుల్లిలో అద్భుతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున ఎలాంటి నొప్పులకైనా గ్రేట్ గా సహాయపడుతుంది. భుజం నొప్పి తగ్గడానికి, 8-10 వెల్లుల్లి రెబ్బలతో పాటు నువ్వులను ఆముదం లేదా ఆవనూనెలో వేయించి రోజుకు రెండుసార్లు తినాలి. నువ్వుల నూనె నువ్వుల నూనె సహజంగా వేడెక్కడం మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ. దీన్ని నొప్పి ఉన్న ప్రదేశంలో అప్లై చేసి మసాజ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఆముదముఇది ప్రకృతిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ కూడా. కాబట్టి నొప్పి ఉన్న ప్రాంతంలో ఆముదంతో మసాజ్ చేయడం కూడా మేలు చేస్తుంది. ఆవనూనెభుజం నొప్పిని నయం చేయడానికి ఆవనూనె అద్భుతమైనది. ఆవనూనెలో కాస్త మిరియాల పొడి, కర్పూరం పొడి, ఓమపొడి కలిపి నొప్పి ఉన్న చోట రాస్తే మంచి ఉపశమనం లభిస్తుంది. మెంతికూర తక్షణ ఉపశమనం కోసం, మెంతి గింజలను నానబెట్టి పేస్ట్‌గా చేసి భుజం యొక్క ప్రభావిత ప్రదేశంలో రోజుకు రెండుసార్లు రాయండి. తక్షణ నొప్పి నివారణకు మెంతి పొడిని ఇంట్లో ఉంచండి. ఇది చాలా విషయాల కోసం ఉపయోగించవచ్చు.


# థైరాయిడ్ బాధితులు బరువు తగ్గాలంటే.. ఇలా చేయండి

ఆహారం, సరైన వ్యాయామం బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ హైపో థైరాయిడిజం ఉన్నట్లైతే థైరాయిడ్ గ్రంథి కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. హైపోథైరాయిడిజం తగినంతగా చికిత్స చేయకపోతే, బరువు తగ్గడం కష్టం అవుతుంది. ఎందుకంటే థైరాయిడ్ జీవక్రియ పని తీరు యొక్క పెద్ద నియంత్రకం. హైపోథైరాయిడిజం ఉంటే బరువు పెరుగుతారుబరువు పెరగడం అనేది హైపోథైరాయిడిజం తక్కువ థైరాయిడ్ ఉండటానికి మొదటి లక్షణం. బరువు తగ్గాలనుకుంటే మొదట చేయాల్సింది.. థైరాయిడ్ సమస్యకు చికిత్స తీసుకోవడమే. డైట్ లో కొన్ని మార్పులు చేయడం వల్ల విజయవంతంగా బరువు తగ్గగలుగుతారు. బరువు తగ్గడం అంత సులభం కాదు. అయితే హైఎహైపోథైరాయిడిజంతో బరువు తగ్గాలనుకుంటే ఇలా చేయండి1. పిండి, చక్కెర పదార్థాలను తగ్గించండిథైరాయిడ్ సమస్య ఉన్న వారు పిండి పదార్థాలను తగ్గించాలి. చక్కెర పదార్థాలను మొత్తానికి తినవద్దని వైద్యులు చెబుతున్నారు. అధిక గ్లైసెమిక్ లోడ్ ఉన్న ఆహారాలు (శుద్ధి చేసిన ధాన్యం ఉత్పత్తులు మరియు చక్కెర పానీయాలు వంటివి) శరీరంలో మంటను పెంచుతాయి. తగినంత కేలరీలు తినడం యొక్క ప్రాముఖ్యతను వైద్యులు ముఖ్యంగా చెబుతున్నారు. తక్కువ కేలరీలు ఒత్తిడి ప్రతిస్పందనను కలిగిస్తాయి. మరియు ఫలితంగా ౹3 ళియాక్టివ్ థైరాయిడ్ హార్మోన్ ట్రైయోడోథైరోనిన్‌రి ఉత్పత్తి తగ్గుతుందని అంటున్నారు. 2. యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫుడ్స్ ఎక్కువగా తినాలియాంటీ ఇన్ఫ్లమేటరీ ఆహారాలు కీళ్ల నొప్పులు మరియు నిరాశను తగ్గించడంలో సహాయపడతాయి. ఇవన్నీ హైపో థైరాయిడిజం వల్ల సంభవించవచ్చు. యాంటీ ఇన్ఫ్లమేటరీ ఆహారాలు రోగ నిరోధక శక్తిని ఉపశమింపజేయడంలో సహాయపడతాయి. ఇది హైపోథైరాయిడిజం ఉన్న వారిలో తరచుగా ఓవర్ డ్రైవ్ లో ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ రోగ నిరోధక వ్యవస్థ మరియు అధిక వాపును శాంతపరచడంలో సహాయపడుతుంది. మెగ్నీషియం, బి విటమిన్లు, జింక్, సెలీనియం, ఐరన్ మరియు విటమిన్ సితో సహా ఆరోగ్యకరమైన థైరాయిడ్ పని తీరుకు అవసరమైన పోషకాలను తగినంతగా తీసుకోవడంలో తోడ్పడుతుంది. ఆకు కూరలు, టొమాటోలు, కొవ్వు చేపలు, గింజలు, పండ్లు మరియు ఆలివ్ నూనెలు మంటతో పోరాడటానికి మంచి ఆహారాలు. ఈ ఆహారం అధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాన్ని జీవక్రియ చేయడానికి కాలేయంపై భారాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన కాలేయ పని తీరు చాలా




అవసరం. ఎందుకంటే ౹4 ళిథైరాయిడ్ హార్మోన్ థైరాక్సిన్‌రిలో 60 శాతం ౹3కి మార్చడానికి కాలేయం బాధ్యత వహిస్తుంది. 3. తక్కువగా ఎక్కువ సార్లు తినాలిహైపోథైరాయిడిజం జీర్ణ క్రియ పని తీరును నెమ్మదిస్తుంది. తక్కువగా ఎక్కువ సార్లు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. నాణ్యమైన ప్రోటీన్లు, కాంప్లెక్స్ కార్బ్స్, ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోవచ్చు. తద్వార రక్తంలో చక్కెరను సమతుల్యం చేసేందుకు సహాయ పడుతుంది. భారీ, అత్యంత ప్రాసెస్ చేయబడిన భోజనం యొక్క హెచ్చు మరియు తగ్గులను నివారించడంలో సహాయపడుతుంది. 4. ఫుడ్ డైరీని ఉంచండిరోజూ ఏం తింటున్నారు.. ఎంత తింటున్నారు.. అనేది డైరీలో నోట్ చేసుకోవాలి. శరీరానికి సమతుల్య ఆహారం ఇవ్వడంతో పాటు నోట్ చేసుకుంటూ ఉండాలి. ఏం తింటున్నామన్న దానిపై అవగాహన లేకపోతే కేలరీలను ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది. "హైపో థైరాయిడిజంతో బాధ పడుతున్న వారి మాక్రోన్యూట్రియెంట్ తీసుకోవడం ట్రాక్ చేయడానికి ఫుడ్ జర్నల్‌ను ఉంచడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన కొవ్వులు, మితమైన ప్రోటీన్లు మరియు తక్కువ కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారం థైరాయిడ్ పని తీరుకు ఉత్తమమైనది. 5. వ్యాయామం చేయాలిప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పకుండా చేయాలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారైనా.. లేని వారైనా వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచిస్తున్నారు.

# రక్తహీనత ప్రాణానికే ప్రమాదం; ఆయుర్వేదంలో తక్షణ పరిష్కారం ఉంది..



రక్తహీనత మీ ఆరోగ్యానికి సవాలుగా మారుతుందని మనందరికీ తెలుసు. అయితే దీని లక్షణాలు ఏమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు రక్తహీనత నుండి ఎలా బయటపడాలి అనే విషయాలు తెలుసుకోవాలి. మీరు అన్ని వేళలా అలసిపోతున్నారా? ముఖం పాలిపోయిందా? తలనొప్పి కారణంగా మీ ముఖ్యమైన కార్యాలయ సమావేశాన్ని దాటవేస్తున్నారా? అయితే జాగ్రత్త. ఎందుకంటే ఇది మీ శరీరంలో ఐరన్ లోపాన్ని సూచిస్తుంది. మీకు ఐరన్ లోపం ఉన్నట్లయితే, మీరు అల్లోపతి కాకుండా ఒక ఎంపిక అయితే ఆయుర్వేదం మీకు రక్షణ కల్పిస్తుంది. రక్తహీనతకు అనేక సవాళు ఉన్నాయి. తరచుగా మనం తినే ఆహారంపై దృష్టి సారిస్తాము. తినే ఆహారంలో తగినంత ఐరన్ లేనప్పుడు, అది శరీరంలో ఐరన్ లోపాన్ని చూపుతుంది. ఈ పరిస్థితిలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మనం ఆహారం మరియు కొన్ని ఆయుర్వేద చిట్కాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఐరన్ లోపానికి ఆయుర్వేదం ఒక వరం. ఎందుకంటే ఇది మీ ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలను కలిగి ఉంది. ఆయుర్వేదం మరియు చికిత్సలు ఇనుము లోపాన్ని సరిచేయడానికి మీకు సహాయపడతాయి. ఇనుము లోపాలను ఎదుర్కోవడంలో ఆయుర్వేదం యొక్క ప్రయోజనాలను చూద్దాం. మీరు తెలుసుకోవలసిన వాటిని మరియు ఆయుర్వేదం మీలో రక్తహీనతను ఎలా నయం చేస్తుందో చూద్దాం. రక్తహీనత ఎలా వస్తుంది? శరీరానికి అవసరమైన ఖనిజ ఐరన్ లేనప్పుడు ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఐరన్ లోపానికి కారణాలు తక్కువ ఐరన్ ఆహారాలు తినడం, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి (ఎఃఅ), భారీ ఋతు రక్తస్రావం, ఏదైనా కారణం నుండి రక్తం కోల్పోవడం లేదా అంతర్గత రక్తస్రావం. ఐరన్ లోపం యొక్క లక్షణాలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, రక్తహీనత, తలనొప్పి, తల తిరగడం, దెబ్బతిన్న జుట్టు మరియు చర్మం పొడిబారడం, నాలుక వాపు, దడ మరియు గోళ్లు. థైరాయిడ్ సమస్యలతో పోరాడటానికి ఆయుర్వేదం ఏం చెబుతుంది!! ఇనుము అవసరం ఎర్ర రక్త కణాలలో కనిపించే హిమోగ్లోబిన్‌ను తయారు చేయడానికి శరీరానికి ఇనుము అవసరం, ఇది కణాలను శరీరం అంతటా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లేలా చేస్తుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లేనప్పుడు, కణజాలం మరియు కండరాలు సమర్థవంతంగా పనిచేయడానికి తగినంత ఆక్సిజన్‌ను అందుకోలేవు మరియు దీనిని రక్తహీనత అంటారు. మీరు అలాంటి పరిస్థితులు మరియు లక్షణాలను కనుగొంటే, మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విస్మరించకూడదు. తగిన చికిత్స పొందడం చాలా అవసరం. ఈ మ్యాజిక్ కాంబినేషన్‌తో ఆరోగ్యవంతమైన ఛాయను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.. ఆయుర్వేదం మరియు రక్తహీనత రక్తహీనతను ఆయుర్వేదంలో పాండు అంటారు. ఇది మీ హిమోగ్లోబిన్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుంది. రక్తహీనతకు సకాలంలో చికిత్స చేయకపోతే, అది గుండె మరియు ఊపిరితిత్తులను ప్రభావితం చేసే సమస్యలకు కూడా దారి తీస్తుంది. కాబట్టి మేము మీ సమస్యను పరిష్కరించడానికి ఆయుర్వేదాన్ని అన్వయించవచ్చు. అటువంటి వ్యాధులను నివారించడంలో మరియు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఆయుర్వేదం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ధూమపానం మానేయడానికి ఆయుర్వేద నివారణలు ఆయుర్వేద పరిష్కారం ఐరన్ లోపాన్ని తొలగించడానికి మనం వర్తించే అనేక ఆయుర్వేద నివారణలు ఉన్నాయి. దీని కోసం, ఎర్రటి బీట్‌రూట్ రసంలో జామకాయ రసాన్ని కలపడం వల్ల ఎర్ర రక్త కణాలు తిరిగి క్రియాశీలం అవుతాయి మరియు శరీరానికి కొత్త ఆక్సిజన్ అందుతుంది. కాబట్టి ఇలా చేయడం వల్ల చర్మంలో రక్తహీనత తగ్గుతుంది. ఆయుర్వేద పరిష్కారం 2-3 టీస్పూన్ల మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఈ గింజలను అన్నంలో వేసి ఉడికించాలి. అవసరం మేరకు ఉప్పు వేసి తింటే రోజూ ఒక నెల రోజులు తింటే ఐరన్ లోపాన్ని సరిచేయవచ్చు. మీరు అరకప్పు యాపిల్ జ్యూస్ మరియు అరకప్పు బీట్‌రూట్ రసం కూడా కలపవచ్చు. కొంచెం తేనె వేసి బాగా కలపాలి. ఆయుర్వేద పరిష్కారం నల్ల నువ్వులను గోరువెచ్చని నీటిలో కనీసం 2 గంటలు నానబెట్టండి. దీన్ని పేస్ట్‌లా చేసి, ఈ మిశ్రమానికి తేనె కలపండి. తర్వాత బాగా మిక్స్ చేసి, ఒక గ్లాసు పాలలో కలిపి రోజూ తినాలి. దీనితో పాటు, మీ బ్లడ్ కౌంట్ పెంచడానికి దానిమ్మపండు తినండి. హిమోగ్లోబిన్ కౌంట్ పెంచడానికి అరటిపండ్లను తినవచ్చు. రోజూ యోగా, వ్యాయామం చేయవచ్చు. బచ్చలికూర, బఠానీలు, బీన్స్, ఎండుద్రాక్ష, ఆప్రికాట్లు, చిక్కుళ్ళు, గుమ్మడికాయ గింజలు, బ్రోకలీ మరియు తృణధాన్యాలు తినండి. ఆయుర్వేద పరిష్కారం రాత్రిపూట నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను మరుసటి రోజు ఉదయం 10-15 తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరగడమే కాకుండా రక్తహీనతలో సాధారణమైన మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఐరన్ అధికంగా ఉండే ఆహారాలతో పాటు, నిమ్మకాయలు, నారింజ మరియు టమోటాలలో విటమిన్ సి కూడా ఉంటుంది, ఇది ఇనుమును బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. అందువల్ల, అటువంటి పరిస్థితులను పరిష్కరించడానికి ఇది సహాయపడుతుంది.



# నువ్వుల నూనెను పాదలకు పూయడం సామాన్యమైన విషయం కాదు; ఆయుర్వేదం రహస్యం ఏం చెబుతుంది

మీరు ఎప్పుడైనా రాత్రంతా నిద్రపోకుండా అలసిపోయినట్లు ఉదయం లేచారా? కానీ కొంతమందిలో, ఏడు గంటల నిద్ర తర్వాత అలసిపోవడం అనేది యువకులలో మరియు వారి 40 ఏళ్లలోపు వారిలో సాధారణం. అయితే నిద్రలేమి సమస్యను పరిష్కరించుకోవాలంటే మనం కొన్ని విషయాలపై దృష్టి పెట్టాలి. ఆయుర్వేదం ప్రకారం, మీరు నిద్రలేమికి పరిష్కారం కనుగొనవచ్చు. స్నానం చేయడానికి, మీరు కొద్దిగా నువ్వుల నూనెతో పాదాలకు మసాజ్ చేయవచ్చు. నిద్రవేళలా మీ పాదాలను మసాజ్ చేయడం శరీరానికి మంచి విషయం. పాదాలకు నూనె రాయడం మరియు మసాజ్ చేయడం కేవలం ఐదు నుండి ఎనిమిది నిమిషాలు పడుతుంది. నువ్వుల నూనెతో ఇలా చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి మీ నరాలను నాశనం చేసే అలవాట్లు నువ్వుల నూనెను వేడి చేసి అరికాళ్లకు మసాజ్ చేయడం దేనికైనా మంచిది. ఇది కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో దీన్ని అప్లై చేసుకోవచ్చు. అందుకు నువ్వుల నూనెను తీసుకుని వేడి చేసి అరికాళ్లపై బాగా మసాజ్ చేయాలి. ఈ పద్ధతి వివిధ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. నువ్వుల నూనెను కాలు లోపలి భాగంలో అప్లై చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం. అబ్బాయిలు! మీ చంక చాలా నల్లగా ఉందా? వాసన వస్తుందా? ... ఇలా చేస్తే సరిపోతుంది! అబ్బాయిలు! మీ చంక చాలా నల్లగా ఉందా? వాసన వస్తుందా? ... ఇలా చేస్తే సరిపోతుంది! ఒత్తిడిని తగ్గిస్తుందిఆరోగ్య సంరక్షణ సవాళ్లను కలిగి ఉన్న అనేక పరిస్థితులకు చికిత్స చేయడానికి మేము ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు. ఇది అద్భుతమైన ఆరోగ్యం మరియు ఒత్తిడిని తగ్గించే ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ కొద్దిగా నువ్వుల నూనెతో అరికాళ్లకు మసాజ్ చేయడం మంచిది. ఇది మానసిక ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. ఈ ఒక్క నూనె చాలు చుండ్రు నుండి నెరిసిన వెంట్రుకల వరకు అన్ని జుట్టు సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి! ఈ ఒక్క నూనె చాలు చుండ్రు నుండి నెరిసిన వెంట్రుకల వరకు అన్ని జుట్టు సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి! మెరుగైన నిద్ర కోసంనువ్వుల నూనెను అరికాళ్లకు రాసుకుంటే మంచి నిద్ర వస్తుంది. ఇది అన్ని విధాలుగా మంచి నిద్రకు సహాయపడుతుంది. నిద్రలేమి వంటి పరిస్థితులను తొలగించడానికి ఈ మసాజ్ మనకు ప్రతిరోజూ సహాయపడుతుంది. ఇది ప్రతిరోజూ చేయవచ్చు. నువ్వుల నూనెను లోపలి కాళ్లపై అప్లై చేయడం వల్ల మంచి నిద్ర మరియు నిద్రకు భంగం కలగదు. గురక సహజంగా ఆపవచ్చు; ఈ యోగాసనాలు ప్రభావవంతంగా ఉంటాయిగురక సహజంగా ఆపవచ్చు; ఈ యోగాసనాలు ప్రభావవంతంగా ఉంటాయిగాలి సమస్యలకు పరిష్కారంరుమటాయిడ్ సమస్యలు మిమ్మల్ని ప్రభావితం చేస్తాయి. అయితే దీనిని పరిష్కరించడానికి మరియు ఆరోగ్యానికి నువ్వుల నూనె రాసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక చిన్న సవాలు తరచుగా నొప్పి రూపంలో వస్తుంది. అయితే ఈ పరిస్థితిలో మీరు తెలుసుకోవలసినది ఏమిటో చూద్దాం. రుమాటిక్ నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి మనం ప్రతిరోజూ ఈ అప్లికేషన్ చేయవచ్చు. మెరుగైన జీర్ణక్రియ కోసంనువ్వుల నూనెను పాదాలకు రుద్దడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఇది మీ ఆరోగ్యానికి కూడా గొప్ప ప్రయోజనాలను కలిగి ఉంది. జీర్ణ సంబంధమైన సమస్యల నుండి విముక్తి పొందేందుకు మనం కాలి లోపలి భాగంలో నువ్వుల నూనె రాసుకోవచ్చు. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, కండరాల ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు శక్తిని పెంచుతుంది. పాదాల ఆరోగ్యం కోసంపాదాల ఆరోగ్యానికి మంచి పరిస్థితులు ఉన్నాయి. అందుకే కాళ్ల పగుళ్లను పోగొట్టుకోవడానికి నువ్వుల నూనెను ఉపయోగించవచ్చు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల పాదాల పగుళ్లను తొలగిస్తుంది. రోజూ ఇలా చేయడం వల్ల మీ పాదాల్లోని పగుళ్లను తొలగించడంలో సహాయపడుతుంది.



# మారిన క్రెడిట్ రూల్స్...

ముంబై, మే 19, భారతీయులు, తమ క్రెడిట్ కార్డ్ ద్వారా విదేశాల్లో ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయడం ఇక కుదర్దు. క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు షాక్ ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ ప్రయాణ సమయాల్లో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే వ్యయాలకు సంబంధించి రూల్స్ మార్చింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డుల (ఎఅఅ) వినియోగాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఒఖీూ) పరిధిలోకి తీసుకువచ్చింది. దీనివల్ల, ప్రస్తుతం 5%గా ఉన్న 'మూలం వద్ద పన్ను రేటు కాస్తా ఇకపై 20%కు చేర్చింది. అంతేకాదు, ఎల్‌ఆర్‌ఎస్ పరిధిలోకి రావడం వల్ల, ఒక సంవత్సరంలో, విదేశాల్లో 2.5 లక్షల డాలర్లను దాటి క్రెడిట్ కార్డ్ ద్వారా ఖర్చు చేయాలన్నా, మరేదైనా విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించాలన్నా ఇకపై రిజర్వ్ బ్యాంక్ అనుమతి తీసుకోవాలి. గతంలో ఈ పరిమితి లేదు. కొత్త రూల్స్ ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.ఇంకాస్త సింపుల్‌గా చెప్పుకుందాం. ఒక భారతీయ పౌరుడు విదేశీ ప్రయాణం చేస్తున్నాడనుకుందాం. విదేశీ ప్రయాణాల్లో ఫ్లైట్ టిక్కెట్ల కొనుగోళు ,, హోటళ్లలో బస, స్థానికంగా పర్యటనలు, ఆహారం, షాపింగ్ లాంటి ఖర్చుల కోసం అతను క్రెడిట్ కార్డ్ వాడుతుంటే దానిపై అతను 20% టీసీఎస్ చెల్లించాలి. అంటే, అతను విదేశాల్లో ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని అనుకుంటే, లక్షా 20 వేల రూపాయలు చెల్లించాలి. అదనంగా చెల్లించిన రూ. 20 వేల మొత్తం భారత ప్రభుత్వానికి చేరుతుంది. ఈ రూల్ జులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది కాబట్టి, ఈ తేదీ కంటే ముందు చేసే చెల్లింపులపై ప్రస్తుతం ఉన్న 5% రేటు ప్రకారం లక్షా ఐదు వేల రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. అయితే, కంగారు పడాల్సిన పని లేదు, వాస్తవ ఖర్చుకు అదనంగా చెల్లించిన మొత్తం తర్వాత తిరిగి వస్తుందిగతంలో డెబిట్ కార్డ్‌లు ఎల్‌ఆర్‌ఎస్ కింద ఉన్నాయి, క్రెడిట్ కార్డ్‌లు లేవు. ఈ రెండు కార్డ్‌ల రెమిటెన్స్ రేట్‌లో ఏకరూపత తీసుకురావాలనే లక్ష్యంతో ఎల్‌ఆర్‌ఎస్ కిందకు అంతర్జాతీయ క్రెడిట్ కార్డ్ ఖర్చులను తీసుకురావడానికి చట్టంలో మార్పులు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ (ఫెమా) సవరణ నిబంధనలు-2023 ద్వారా, క్రెడిట్ కార్డుల ద్వారా విదేశాల్లో చేసే ఖర్చును రిజర్వ్ బ్యాంక్ నియంత్రిస్తుంది. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌లో క్రెడిట్ కార్డ్ వ్యయాలను చేర్చడం వల్ల 'మూలం వద్ద పన్ను సేకరణ'ను ఇది అనుమతిస్తుంది. టీసీఎస్ చెల్లించే వ్యక్తి ముందస్తు పన్ను చెల్లింపుదారు అయితే, అతను ఐటీఆర్ ఫైలింగ్ సమయంలో టీసీఎస్ మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన పన్నును చెల్లించవచ్చు. ముందస్తు పన్ను చెల్లింపుదారు కాకపోతే, ఐటీఆర్ ఫైల్ చేసి ఆ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎల్‌ఆర్‌ఎస్ రేటు పెంపును ఇప్పుడు కొత్తగా ప్రకటించలేదు. విదేశీ టూర్ ప్యాకేజీలు, విదేశాలకు పంపే డబ్బుపై టీసీఎస్ రేటును 5 శాతం నుంచి 20 శాతానికి పెంచుతున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన ప్రతిపాదించిన 2023-24 బడ్జెట్‌లోనే ప్రకటించారు. అయితే, దాని పరిధిలోకి క్రెడిట్ కార్డ్‌లను తెచ్చారా, లేదా అన్నదానిపై అప్పుడు స్పష్టత రాలేదు. ఇప్పుడు, క్రెడిట్ కార్డ్‌లు కూడా ఎల్‌ఆర్‌ఎస్ పరిధిలోకి వచ్చాయని స్పష్టతనిస్తూ, ఈ నెల 16వ తేదీన ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మార్పులు జులై 1 నుంచి అమలులోకి వస్తాయి. అయితే, విదేశాల్లో చదువు కోవడానికి, వైద్యం కోసం చేసే ఖర్చులపై టీసీఎస్ రేటు మారుతుంది.

# పంజాబ్‌తో రాజస్తాన్ కీలకపోరు..గెలిస్తే నిలుస్తారు.. లేదంటే ఇంటికే!



ఐపీఎల్-2023లో భాగంగా శుక్రవారం ధర్మశాల వేదికగా కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు ఓడినా ఇంటిముఖం పట్టక తప్పదు.రాజస్తాన్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడిన రాయల్స్ ఆరింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది.అయితే రాజస్తాన్‌కు ప్లే ఆఫ్స్‌కు చేరే దారులు ఇంకా మూసుకుపోలేదు. పంజాబ్‌తో జరగనున్న మ్యాచ్‌లో రాజస్తాన్ విజయం సాధిస్తే..శాంసన్ సేన ప్లేఆఫ్స్ రేసులో నిలుస్తోంది. అయితే రాజస్తాన్ భవితవ్యం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఆర్సీబీ, ముంబై ఇండియన్స్ తమ తదపరి మ్యాచ్‌ల్లో ఓటమి చెందితే.. ఈ మూడు జట్లు 14 పాయింట్లతో సమంగా నిలుస్తాయి.అప్పుడు నెట్‌రన్‌రేట్ కీలకమవుతోంది. అయితే ముంబై, ఆర్సీబీ కంటే రాజస్తాన్(+0.140) నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉండడంతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించే ఛాన్స్ ఉంటుంది. ఇక పంజాబ్‌కు కూడా ప్లేఆఫ్స్‌కు చేరే అవకాశాలు మేథ్యమేటిక్‌గా ఉన్నాయి.పంజాబ్ ప్లే ఆఫ్స్ చేరాలంటే కచ్చితంగా రాజస్తాన్‌పై భారీ విజయం సాధించాలి. అంతే కాకుండా ముంబై, ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ ఓటమి పాలవ్వాలి. అప్పుడు ఈ మూడు జట్లు 14 పాయింట్లతో సమమవుతాయి. అప్పుడు నెట్‌రన్‌ను పరిగణలోకి తీసుకుంటారు.ఇక పంజాబ్‌తో కీలక మ్యాచ్‌లో రాజస్తాన్ తమ జట్టులో ఒకే మార్పు చేయనున్నట్లు తెలుస్తోంది. గాయం కారణంగా గత మ్యాచ్‌కు దూరమైన స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ పంజాబ్‌తో పోరుకు తిరిగి జట్టులోకి రానున్నట్లు సమాచారం. బౌల్ట్ తుది జట్టులోకి వస్తే స్పిన్నర్ ఆడమ్ జంపా బెంచ్‌కే పరిమితమయ్యే ఛాన్స్ ఉంది. అదే విధంగా ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్‌పై రాజస్తాన్ మెనెజెమెంట్ మరోసారి నమ్మకం ఉంచనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.రాజస్తాన్ తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, జోస్ బట్లర్, సంజు శాంసన్( కెప్టెన్), జో రూట్, ధృవ్ జురెల్, షిమ్రాన్ హెట్మెయర్, రవిచంద్రన్ అశ్విన్, ట్రెంట్ బౌల్ట్, సందీప్ శర్మ, కేఎం ఆసిఫ్, యుజ్వేంద్ర చాహల్.

# ఇప్పటికే చాలా ఒత్తిడికి లోనయ్యా.. నాపై వచ్చే విమర్శలను పట్టించుకోను : కోహ్లీ

ఐపీఎల్ లో భాగంగా ఉప్పల్ స్టేడియం లో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో టీంఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ అదరగొట్టిన విషయం తెలిసిందే. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చెలరేగి ఆడిన కోహ్లీ సెంచరీతో జట్టును నాలుగో స్థానంలో నిలిపాడు. ఉప్పల్ స్టేడియం వేదికగా శతక జోరు కొనసాగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించింది. తనకు బాగా అచ్చొచ్చిన హైదరాబాద్‌లో కింగ్ కోహ్లీ సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. హైదరాబాద్ బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ శతక గర్జన చేశాడు. నాలుగేండ్ల తర్వాత సెంచరీ ఖాతాలో వేసుకున్న కోహ్లీ.. ఆర్సీబీ విజయంలో కీలకమయ్యాడు.కాగా, గత కొన్ని రోజులుగా ఫామ్ లేమితో కోహ్లీ తీవ్ర విమర్శల పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ తనపై వచ్చిన విమర్శలపై మ్యాచ్ అనంతరం కోహ్లీ స్పందించాడు. బయటి నుంచి వచ్చే విమర్శలను పట్టించుకోనని స్పష్టం చేశాడు. 'నేను గత గణాంకాలను పట్టించుకోను. ఇప్పటికే చాలా ఒత్తిడికి లోనయ్యాను. ఇది నా ఆరో ఐపీఎల్ శతకం. నేను ఒత్తిడిలో ఉన్నందున కొన్ని సార్లు నాకు నేను తగినంత క్రెడిట్ ఇచ్చుకోను. అదేవిధంగా బయట నుంచి వచ్చే విమర్శలను పట్టించుకోను. అది వారి అభిప్రాయం' అని కోహ్లీ అన్నారు.



గురువారం కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య రాజీవ్‌గాంధీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 8 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది.సన్‌రైజర్స్ నిర్దేశించిన 187 పరుగుల లక్ష్యఛేదనలో ఆర్‌సీబీ మరో నాలుగు బంతులు మిగిలుండగానే విజయాన్నందుకుంది. ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ ఆది నుంచే తమదైన దూకుడు కనబరిచారు. ముఖ్యంగా తనకు బాగా అచ్చొచ్చిన ఉప్పల్ మైదానంలో కోహ్లీ కీలక ఇన్నింగ్స్‌తో కదంతొక్కాడు. విరాట్ కోహ్లీ (63 బంతుల్లో 100, 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) సూపర్ సెంచరీతో తనకు తిరుగులేదని చాటిచెప్పగా, కెప్టెన్ డుప్లెసిస్ (71) తనదైన ఫామ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ విజయంతో ఆర్‌సీబీ 14 పాయింట్లతో నాలుగో స్థానానికి ఎగబాకగా, హైదరాబాద్ (8) ఆఖరి స్థానానికి పరిమితమైంది.సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ అరుదైన రికార్డు అందుకున్నాడు. ఐపీఎల్‌లో కోహ్లీకి ఇది ఆరో సెంచరీ. దీంతో ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన విండీస్ విధ్వంసకర ఆటగాడు క్రిస్‌గేల్ సరసన చేరాడు. గేల్ 142 మ్యాచుల్లో ఆరు శతకాలు నమోదు చేయగా, కోహ్లీ 236వ మ్యాచ్‌లో ఈ ఘనత అందుకుని రికార్డు కెక్కాడు. కోహ్లీ, గేల్ తర్వాత జాస్ బట్లర్ ఐదు శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక కోహ్లీ మరొక సెంచరీ సాధిస్తే ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు బాదిన క్రికెటర్‌గా చరిత్రకెక్కనున్నాడు.

# రూ. 8 కోట్లు పెడితే మధ్యలోనే వదిలివెళ్లాడు.. ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దు!



ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్‌పై టీమిండియా దిగ్గజం సునిల్ గావస్కర్ మండిపడ్డాడు. కోట్లు కుమ్మరించి కొనుక్కుంటే ముంబై ఇండియన్స్‌కు అతడి వల్ల ఏమి ఒరిగిందని ప్రశ్నించాడు.ముంబై తనపై వెచ్చించిన ఒక్క రూపాయికి కూడా ఆర్చర్ న్యాయం చేయలేదని.. అతడికి రూ. 8 కోట్ల మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్-2022 వేలంలో భాగంగా 8 కోట్లు పెట్టి ముంబై ఇండియన్స్ జోఫ్రా ఆర్చర్‌ను కొనుగోలు చేసింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధ పడుతున్న ఆర్చర్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉండడని తెలిసినా అతడి కోసం భారీ మొత్తం వెచ్చించింది. ఈ క్రమంలో సౌతాఫ్రికా టీ20 లీగ్ ద్వారా ఈ ఏడాది ఆరంభంలో టీ20 క్రికెట్‌లో తిరిగి అడుగుపెట్టిన ఆర్చర్.. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ఆడాడు.ఈ క్రమంలో ఐపీఎల్-2023 సీజన్‌తో క్యాష్ రిచ్ లీగ్‌లోకి తిరిగి వచ్చాడు. ఎన్నో అంచనాలతో ముంబై ఇండియన్స్ తరఫున బరిలోకి దిగిన అతడు 5 మ్యాచ్‌లు ఆడి కేవలం రెండు వికెట్లు తీశాడు. తర్వాత గాయం తిరగబెట్టడంతో మే 9న స్వదేశం ఇంగ్లండ్‌కు వెళ్లిపోయాడు.ఈ నేపథ్యంలో సునిల్ గావస్కర్ జోఫ్రా ఆర్చర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మిడ్ డేకు రాసిన కాలమ్‌లో.. "జోఫ్రా ఆర్చర్ వల్ల ముంబై ఇండియన్స్ ఎలాంటి అనుభవం చవిచూసిందో తెలుసు కదా! ఈ సీజన్ నుంచి మాత్రమే అతడు అందుబాటులో ఉంటాడని తెలిసినా గాయపడిన అతడిని కొనుగోలు చేసింది.అతడి కోసం భారీ మొత్తం వెచ్చించింది. కానీ ప్రతిఫలంగా వారికి ఏం లభించింది? అతడు 100 శాతం ఫిట్‌నెస్ సాధించకలేకపోయాడు. కనీసం ఈ విషయం గురించి ముందే ఫ్రాంఛైజీకి సమాచారం ఇవ్వాల్సింది. అపుడైనా వాళ్లకు.. అతడి సేవలు పూర్తి స్థాయిలో



వినియోగించుకోలేమని తెలిసేది.టోర్నీ మధ్యలో చికిత్స కోసమని స్వదేశానికి వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని ఈసీబీ స్వయంగా చెప్పింది. నిజానికి ఈసీబీ కంటే ముంబై ఫ్రాంఛైజీనే ఆర్చర్‌కు ఎక్కువ మొత్తం చెల్లిస్తోంది. కానీ అతడు కనీస బాధ్యత లేకుండా వ్యవహరించాడు. యూకేకు తిరిగి వెళ్లినపుడే ఫ్రాంఛైజీ పట్ల అతడి నిబద్ధత ఎలాంటిదో అర్థమైంది" అని గావస్కర్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అసలు ఆర్చర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోయినా నష్టమేమీ లేదని పేర్కొన్నాడు.


# 200 మీటర్ల విభాగంలో జ్యోతికి స్వర్ణ పతకం



జాతీయ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ రెండో స్వర్ణ పతకం సాధించింది.విశాఖపట్నం జిల్లాకు చెందిన జ్యోతి గురువారం జరిగిన మహిళల 200 మీటర్ల విభాగంలో విజేతగా నిలిచింది.జ్యోతి 200 మీటర్ల రేసును అందరికంటే వేగంగా 23.42 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని సంపాదించింది. బుధవారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్‌లోనూ జ్యోతి బంగారు పతకం గెలిచింది. ఏడు క్రీడాంశాల సమాహారమైన హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సౌమ్య మురుగన్ పసిడి పతకాన్ని దక్కించుకుంది.అడిలైడ్: ఆస్ట్రేలియా మహిళల హాకీ జట్టుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత మహిళల హాకీ జట్టు ఓటమితో ప్రారంభించింది. గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 2-4 గోల్స్‌తో పరాజయం పాలైంది. భారత్ తరఫున సంగీత (29వ ని.లో), షర్మిలా దేవి (40వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఈ మ్యాచ్‌తో భారత ప్లేయర్ మోనిక తన కెరీర్‌లో 200 మ్యాచ్‌లు పూర్తి చేసుకుంది. సిరీస్‌లోని రెండో మ్యాచ్ శనివారం జరుగుతుంది.షాంఘై: ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నీ కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగంలో అవ్‌నీత్ కౌర్... పురుషుల వ్యక్తిగత విభాగంలో ప్రథమేశ్ జావ్కర్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. క్వార్టర్ ఫైనల్లో అవ్‌నీత్ 147-144తో డాఫ్నీ క్వింటెరో (మెక్సికో)పై, ప్రథమేశ్ 149-148తో చోయ్ యోంగి (దక్షిణ కొరియా)పై నెగ్గారు. భారత స్టార్ ప్లేయర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి సురేఖ మూడో రౌండ్‌లోనే వెనుదిరిగింది.

# కోహ్లీ సూపర్ సెంచరీ.. అనుష్కా కామెంట్ చూశారా?

హైదరాబాద్: ఐపీఎల్‌లో గురువారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ..ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 62 బంతుల్లోనే సెంచరీ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. హైదరాబాద్ విసిరిన భారీ టార్గెట్‌ను .. ఆర్సీబీ ఈజీగా చేజ్ చేసింది. తొలి వికెట్‌కు కోహ్లీ, డూప్లెసిస్‌లు 172 రన్స్ జోడించారు.భారీ షాట్లతో అలరించిన కోహ్లీపై .. భార్య అనుష్కా శర్మకామెంట్ చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తనదైన స్టయిల్‌లో మెసేజ్ ఇచ్చింది. కోహ్లీ దూకుడుమీదున్నాడని అనుష్కా తన కామెంట్‌లో పేర్కొన్నది. ఈ ఈజ్ అంటూ ఓ బాంబు ఎమోజీని పోస్టు చేసింది. ఇక ఆ ఇన్నింగ్స్ కూడా అద్భుతమని పేర్కొన్నది. లవ్




ఎమోజీతో పాటు 100 సంఖ్యను వేసి కోహ్లీ ఇన్నింగ్స్‌పై స్వీట్ కామెంట్ చేసిందామె.తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు నిర్ణీత ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. ఓ దశలో అయిదు ఓవర్లలో 28 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన సన్‌రైజర్స్‌ను క్లాసెస్ ఆదుకున్నాడు. క్లాసన్ 49 బంతుల్లోనే సెంచరీ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.



# సినిమా



## యువ హీరో మాటలకు.. తారక్ ఫ్యాన్స్ ఫిదా



ఇప్పటి వరకు చాలా సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. కానీ రీ రిలీజ్ సినిమాలకు ఎప్పుడూ ప్రీ రిలీజ్ ఫంక్షన్లు చేయలేదు. కానీ ఎన్టీఆర్ సింహాద్రి సినిమాకు మాత్రం ఆ ఫంక్షన్ చేశారు. సింహాద్రి విడుదలై 20ఏళ్లు కాగా ఆ సిసిమాని మే 20వ తేదీన 1000 స్క్రీన్లపై ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఈవెంట్ కి యువ హీరో విశ్వక్ సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ పై ఉన్న ప్రేమను మాటల్లో కురిపించారు.దేశమంతా సింహాద్రి సినిమా రీ రిలీజ్ గురించి చర్చించుకుంటుందని విశ్వక్ సేన్ అన్నారు. ఇది కచ్చితంగా నేషనల్ న్యూస్ అవుతుందని ఆయన అన్నారు. ఒక ఎన్టీఆర్ అభిమానిగా తాను గర్వపడుతున్నానని ఆయన అన్నారు. ఇంత వరకు ఏ అభిమానికి దక్కని అవకాశం తనకు దక్కిందని ఆయన అన్నారు.లాస్ ఏంజిల్స్ లో జరిగిన ఆస్కార్ వేడుక అనంతరం అక్కడ వారు ఆయనను రెండు రోజులు ఉండమని అడిగినా తన సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం వచ్చారని విశ్వక్ పేర్కొన్నాడు. ఎన్టీఆర్ అభిమానులకు చాలా విలువ ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఆ రుణం తాను ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పాడు.ఇక ఈ సందర్భంగా ఎన్టీఆర్ కి ముందుగానే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. విశ్వక్ మాట్లాడిన మాటలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.విశ్వక్ చాలా లక్కీ అంటూ అభిమానులు నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. విశ్వక్ తో పాటు డైరెక్టర్ గోపీచంద్ మలినేని కూడా హాజరయ్యారు.రిలీజ్ అయిన సినిమాకు మళ్లీ రీ రిలీజ్ ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి అని గోపిచంద్ మలినేని పేర్కొన్నారు. ఈ సినిమా ట్రైలర్ ఇప్పుడు చేసినా రోమాలు నిక్కపొడుచుకుంటాయని ఆయన చెప్పారు. ఇక తాను కూడా ఎన్టీఆర్ కి అభిమాని అంటూ డైరెక్టర్ హను రాఘవపూడి చెప్పడం విశేషం.ఎన్టీఆర్ పుట్టినరోజు మే20వ తేదీన ఈ సినిమాను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ రోజున ఎన్టీఆర్ కొత్త సినిమాకు సంబంధించన అప్ డేట్స్ కూడా రానున్నాయి.



## గొప్ప తల్లిగా నిలిచి వారికి సరైన సమాధానం చెప్తాను

బాలీవుడ్ హీరోయిన్స్ పెళ్లి అయిన తర్వాత... పిల్లలు అయిన తర్వాత కూడా హీరోయిన్స్ గా కొనసాగుతున్నారు.. సక్సెస్ లను దక్కించుకుంటూ టాప్ స్టార్ హీరోయిన్స్ గా నిలుస్తున్నారు. కానీ సౌత్ లో మాత్రం పెళ్లి అయిన హీరోయిన్స్ ని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఫిల్మ్ మేకర్స్ మాత్రమే కాకుండా ప్రేక్షకులు కూడా పెళ్లి అయిన హీరోయిన్స్ విషయంలో లైట్ తీసుకుంటున్నారు.ఒకప్పుడు పెళ్లి అయితే సౌత్ సినిమాల్లో హీరోయిన్స్ కనిపించే వారు కాదు. కానీ ఈమధ్య కాలంలో పరిస్థితి మెల్ల మెల్లగా మారుతోంది. కరోనా సమయంలో పెళ్లి చేసుకుని తల్లిగా కూడా అయిన కాజల్ అగర్వాల్ ప్రస్తుతం సినిమా ల్లో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయ్యింది. ఇండియన్ 2 సినిమా లో నటిస్తున్న కాజల్ అగర్వాల్ మరో వైపు బాలయ్య సినిమాలో కూడా నటిస్తోంది.వరుసగా సినిమాల్లో నటిస్తున్న కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలతో ఒకానొక సమయంలో చాలా బాధ పడ్డట్లుగా చెప్పుకొచ్చింది. ప్రెగ్నెంట్ గా ఉన్న సమయంలో తన బాడీ షేమింగ్స్ పై ట్రోల్స్ వచ్చాయి. ఇప్పుడు హీరోయిన్ గా నటిస్తున్న సమయంలో కొందరు తనను విమర్శిస్తున్నారు అంటూ కాజల్ అగర్వాల్ ఆవేదన వ్యక్తం చేసింది.కొడుకు భవిష్యత్తు గురించి ఆలోచించకుండా... తల్లిగా విధులు నిర్వర్తించకుండా ఎందుకు మీరు సినిమాల్లో నటించాలి అనుకుంటున్నారు అంటూ విమర్శలు వస్తున్నాయి.వారికి కాజల్ అగర్వాల్ సమాధానం ఇచ్చింది. తాను భవిష్యత్తులో గొప్ప తల్లిగా నిలిచి వారికి సరైన సమాధానం ఇస్తానంటూ కాజల్ పేర్కొంది.తల్లిగా నా బిడ్డకు గొప్ప భవిష్యత్తుని ఎలా ఇవ్వాలో నాకు తెలుసు. అందుకోసం నేను ఏం చేయాలో అదే చేస్తాను. ఎవరో ఏదో అన్నారని నేను బాధ పడను అంటూ కాజల్ అగర్వాల్ సన్నిహితుల వద్ద చెప్పుకొచ్చింది. కెరీర్ కి ఎంత ప్రాముఖ్యతను ఇస్తానో ఫ్యామిలీకి అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యత ను ఇస్తానంటూ కాజల్ చెప్పుకొచ్చింది.



## అయ్యగారు ఈసారి ఇంటి పేరుతోనా? ఒంటి పేరుతోనా!


అక్కినేని వారసుడిగా తెరంగేట్రం చేసిన అఖిల్ 'ఏజెంట్' రిలీజ్ కి ముందు సంచలన వ్యాఖ్యలు గుర్తుండే ఉంటుంది. అక్కినేని అనే బ్రాండ్ కన్నా...నాగార్జున ఇమేజ్ తో మార్కెట్ లో చలామణి అవడం కన్నా తనకంటూ ఓ గు ర్తింపును క్రియేట్ చేసుకుని..తన బ్రాండ్ తో మార్కెట్ లో కి వెళ్లాలన్నది తన అచీవ్ మెంట్ గా చెప్పుకొచ్చాడు. స్వతహాగా తనకు తానుగా ఎదగాలి తప్ప! అక్కినేని ట్యాగ్ తో వెళ్లడం నచ్చదని డైరెక్ట్ గానే చెప్పాడు. దీనిపై వెబ్ మీడియాలో రకరకాల కథనాలు వెలువడ్డాయి.కొన్నినెగిటివ్ అయితే మరికొన్ని పాజిటివ్. అఖిల్ స్వయం కృషితో ఎదగాలని తపిస్తున్నట్లు హైలైట్ చేసాయి. ఇంతవరకూ అఖిల్



ఎక్కడా అలాంటి వ్యాఖ్యలు చేయలేదు.తొలిసారి ఏజెంట్ ప్రమోషన్లో రిలీజ్ సందర్భంగా అలా స్పందించారు. మరి ఏజెంట్ ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా అఖిల్ కెరీర్ లోనే అత్యంత డిజాస్టర్ గా మిగిలిపోయింది.దీంతో అయ్యగారు ఇకపై ఇంటి పేరుతో బరిలోకి దిగుతారా? ఒంటి పేరుతో బాక్సాఫీస్ వార్ లోకి వస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం అఖిల్ లైనప్ లో సినిమాలేవి కనిపించలేదు. ఇంకా ఏజెంట్ వైఫల్యం నుంచి బయట పడలేదు. మరి బయటకు వచ్చిన తర్వాత వైఫల్యం గురించి స్పందిస్తాడా? లేదా? అన్నది చూడాలి. అలాగే కొత్త కమిట్ మెంట్ల విషయంలోనూ అఖిల్ స్వయంగా క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.ఇంతకు ముందు వరకూ నాగార్జున పలు సమావేశాల్లో అఖిల్ గురించి ఏదో విషయం చెప్పుకొచ్చేవారు. ఇప్పుడు ఆయన బిజీలో ఆయన ఉన్నారు. అఖిల్ ని సొంత నిర్ణయాలు తీసుకునే దిశగా తగిన ప్రోత్సాహం అందిస్తున్నారు.కాబట్టి నాగ్ ఇక ఈ విషయంలో కల్పించుకునే అవకాశం లేదు. అఖిల్ కి 'ఏజెంట్' హీరోగా ఐదవ సినిమా. అంతకు ముందు నటించి 'అకిల్'..'హలో' ..'మిస్టర్ మజ్ను'..' మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.




## రష్మికని నేను అలా అనలేదు బాబోయ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఐశ్వర్య రాజేష్ పై విమర్శలు చేస్తున్నారు. నీవెంత నీ స్థాయి ఎంత అంటూ రష్మిక అభిమానులు ఓ రేంజ్ లో సోషల్ మీడియా ద్వారా ఐశ్వర్య రాజేష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక స్పష్టత వచ్చింది.ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే... వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న ఐశ్వర్య రాజేష్ త్వరలో ఫర్హాన అనే సినిమాను చేసింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా హైదరాబాద్ లో ఒక మీడియా సమావేశంలో ఐశ్వర్య రాజేష్ పాల్గొంది. ఆ సందర్భంగా ఐశ్వర్య రాజేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి.ఫర్హాన సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియాతో మాట్లాడిన సందర్భంగా పుష్ప సినిమాలోని శ్రీవల్లి పాత్రకు తాను బాగా సెట్ అవుతాను అని నా అభిప్రాయం అన్నట్లుగా ఐశ్వర్య రాజేష్ వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలను కొందరు కావాలని పుష్ప సినిమా లో రష్మిక కంటే కూడా తాను బాగా చేసేదాన్ని అంటూ వ్యాఖ్యలు చేసింది అంటూ ఐశ్వర్య రాజేష్ ను టార్గెట్ చేయడం జరిగింది.నిజంగానే రష్మికని ఐశ్వర్య రాజేష్ అంతటి మాట అనేసిందా అంటూ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఐశ్వర్య రాజేష్ పై ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక నోట్ వచ్చింది. అందులో ఐశ్వర్య రాజేష్ ఆ మీడియా సమావేశంలో అసలు రష్మిక మందన్నా ను అవమానించినట్లుగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.పుష్ప లోని శ్రీవల్లి పాత్ర తనకు బాగా సెట్ అవుతుందని భావించింది కానీ అంతకు మించి ఏమీ లేదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది.

## పుష్పపై ఆ హీరో రివేంజ్ గట్టిగానే



లెక్కల మాస్టారు సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన చిత్రమే 'పుష్ప ది రైజ్'. గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంతో రూపొందిన ఈ మూవీ ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రభావాన్ని చూపించింది. అంతేకాదు ఈ మూవీతో బన్నీ ఏకంగా పాన్ ఇండియా స్టార్గా ఎదిగిపోయాడు.మొదటి భాగం సూపర్ హిట్ అవడంతో ఇప్పుడు దీనికి సీక్వెల్గా 'పుష్ప ది రూల్' మూవీని రూపొందిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో శరవేగంగా సాగుతోంది. అక్కడ ప్రస్తుత షెడ్యూల్లో కొన్ని యాక్షన్ సీక్వెన్సతో పాటు కీలకమైన ఛేజింగ్స్ సీన్స్ను రూపొందిస్తోన్నారు.సూపర్ హిట్ కాంబినేషన్లో రాబోతున్న 'పుష్ప ది రూల్' మూవీలో ప్రధానంగా ఫహాద్ ఫాజిల్ చేస్తోన్న భన్వర్ సింగ్ శెకావత్ పాత్రను హైలైట్ చేయబోతున్నారు. మొదటి భాగంలో పుష్పరాజ్ అతడికి వార్నింగ్ ఇవ్వడంతో.. రెండో భాగంలో వీళ్లిద్దరి మధ్య వార్ భారీ స్థాయిలో జరగబోతుంది. ప్రస్తుతం జరుగుతోన్న భారీ షెడ్యూల్లో బన్నీ - ఫహాద్ మధ్య సన్నివేశాలను చిత్రీకరించారు.ఇక తాజా షెడ్యూల్లో ఫహాద్ ఫాజిల్ తన పార్టును పూర్తి చేసుకున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది.

# ఎడిఫై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి





కర్నూలు, మే 19విభారె న్యూస్ : విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎడిఫై స్కూలు గుర్తింపును తొలగించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోన ఎడిఫై స్కూల్లో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .సోమన్న పీడీ ఎస్ యు జిల్లా కార్యదర్శి బి .మహేంద్రలు మాట్లాడుతూ సిబిఎస్ సిలబస్ ల పేరుతోటి అన్ని నిబంధనలను తుంగలో తొక్కి గ్యాస్ గూడెం నానుకొని స్కూల్ కి పర్మిషన్ ఇవ్వడం నిర్లక్ష్యానికి నిదర్శనం అనే పొరపాటున గ్యాస్ అయితే వందల మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితిలో వస్తాయని సిబిఎస్ నిబంధన ప్రకారమే గ్యాస్ గోడలు కానీ పెట్రోల్ బంకులు కానీ ఉన్నటువంటి ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు కళాశాలలో ఉండాలని ఆ నిబంధనను తుంగలో తొక్కి గ్యాస్ గోడెంకు పెట్రోల్ బంకుకు ఒక చిన్న గోడ మాత్రమే అడ్డమున్నచోట ఎడిఫై స్కూల్ నిర్మాణం ఉందని అటువంటి చోట విద్యార్థులను చేర్పించడం కూడా ప్రమాదకరమైనటువంటి విషయమై తల్లిదండ్రులు కూడా మీ పిల్లల ప్రాణాలను మీరు కాపాడుకునే విధంగా ఉండాలని డబ్బులు ఎక్కువ కట్టినంత మాత్రాన చదువులు బంగారు లెక్క వస్తాయన్న ఉద్దేశంతోటి పిల్లల ప్రాణాలు కూడా పణంగా పెడుతున్నారని అటువంటి గ్యాస్ గోడౌన్ లోన ఏదన్న గ్యాస్ లీక్ అయితే మీ పిల్లల ప్రాణాలు కూడా పోతాయని ఇప్పటినుంచి అయినా సరే ప్రతి తల్లిదండ్రులు మేలుకోవాలని అదేవిధంగా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే చందంగా కాకుండా పిల్లల ప్రాణాలు పోకముందుకే ఎడిఫై పాఠశాల గుర్తింపు రద్దుచేసి పాఠశాలను తొలగించాలని నిబంధనలకు విరుద్ధంగా ఉండే జీరో క్లాసు కూడా 80000 ,90000 ఇలా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల

## ఏఐఎస్ఎఫ్. పీడీ ఎస్ యు విద్యార్థి సంఘాల ధర్నా





తల్లిదండ్రుల నుంచి జలకల్లా రక్తం తాగుతున్నారని అంత కట్టినా కూడా విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదని వారు అన్నారు ధర్నా నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకుల పైన పాఠశాల యాజమాన్యం తురుసుగా ప్రవర్తించడం దాడి చేయడానికి రావడం సిగ్గుచేటైన విషయమని దీన్ని వామపక్ష విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తూ ఉన్నామని విద్యార్థి సంఘాల పట్ల కూడా అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ దౌర్జన్యం చేసినటువంటి స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని వారు డిమాండ్ చేశారు పాఠశాల యాజమాన్యం కు విద్యార్థి సంఘాలకు జరిగిన గొడవలో పాఠశాలలోని ఫర్నిచర్సు ధ్వంసం కావడం జరిగిందని ఇకనైనా కూడా అధికారులు మేలుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని వారు పాఠశాల యాజమాన్యం మీద హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి జి .మునిస్వామి నగర కోశాధికారి అశోకు నగర ఉపాధ్యక్షులు మధు నాయకులు నవనీత్ నాగరాముడు మహేష్ మౌనేషు పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ నాయకులు షేక్షా ప్రశాంత్ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఎస్ పి ఆధ్వర్యంలో జూన్ 11న ఎమ్మిగనూరులో జరుగు బీసీ గర్జనను జయప్రదం చేయండి



కర్నూలు, మే 19విభారె న్యూస్ :బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 11వ తేదీ ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కల్యాణ మండపంలో జరుగు బీసీ గర్జన ను జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు జయరాజ్ జిల్లా ఇన్చార్జ్ అరుణ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న జిల్లా నాయకులు బోయగుడిసె చంద్రన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కర్నూలు నియోజకవర్గం వి ఎస్ పి కమిటీ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఎస్పి నియోజకవర్గం అధ్యక్షులు ఎంకిలి మధు అధ్యక్షతన బీసీ గర్జనకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమలో బిఎస్పి ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆరెకంటి నాగరాజు బి ఎస్ పి కర్నూలు పట్టణ అధ్యక్షులు సాదిక్ భాష కర్నూల్ నియోజకవర్గకమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ భాష కర్నూలు నియోజకవర్గ కమిటీ ప్రధాన కార్యదర్శి మధుకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికాంత్ కోశాధికారి రాజేష్ కర్నూలు సిటీ ఎం ఉపాధ్యక్షులు జయ రత్నమయ్య ప్రధాన కార్యదర్శి ఎం విజయ్ సురేష్ కోశాధికారి ఎం సోలోమన్ మరియు పట్టణ కమిటీ నాయకులు రవి కేశన్న సాల్మను రమేష్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం గారు భారత దేశంలో నెలకొన్న రాజకీయ ఆనిస్థితికి కారణం. ఈ దేశంలో

## ముఖ్య అతిథులుగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు బక్కాపరం జ్యోతి గారు రాక కర్నూలు పాత బస్టాండ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కరపత్రాలు విడుదల చేస్తున్న బీఎస్పీ నాయకులు



50 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఎటువంటి రాజకీయ హక్కులు లేకపోవడమే కారణమని అందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన పోరాటం ద్వారా వచ్చిన ఆర్టికల్ 340 ద్వారా వారికి బీసీలకు ప్రత్యేక హక్కులు కల్పించడం ద్వారానే భారత దేశంలో రాజకీయ సమానత్వం ఏర్పడుతుందని తెలుసుకుని 1984 ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా బహుజన సమాజ్ పార్టీని స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. కావున బీసీ సోదరులందరూ కూడా ఆలోచన చేసి బీసీల కోసమే ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీని స్థాపించిన అటువంటి మహనీయులు మాన్యశ్రీ కాన్షిరాం గారు ఏర్పాటుచేసిన బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని కోరుతూ జూన్ 11వ తేదీ ఆదివారం నాడు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపము నందు బీసీ గర్జన సభను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ఈ సభకు కర్నూలు జిల్లాలోని బీసీ సోదరులు, సోదరీమణులు అందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ బక్కా పరంజ్యోతి గారు మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్జె మలికల్ గారు మరియు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు కావున బీసీ సోదరులు, సోదరీమణులు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## శ్రీ నరసింహా ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం కొరకు విరాళం అందజేసిన నంద్యాల వాస్తవ్యులు.

ఎమ్మిగనూరు (కౌతాళం) మే 19 విభారె న్యూస్.టి.వీరేశ్ కుమార్ వారి తల్లిదండ్రులు లేట్ తాండ్రపాటి కృష్ణమూర్తి, టి



రామచంద్రమ్మ పేరు మీద రు.1,00,000/- చెక్కు రూపంలో విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం,స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్,శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో శివపుత్ర స్వామి, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళి.

నంద్యాల మా ప్రతినిధి మే 19 విభారె న్యూస్ :- . పాణ్యం మండల కేంద్రంలో శుక్రవారం నాడు .కమ్యూనిస్టు పార్టీ ఉ



ద్యమ నిర్మాత . కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి .38వ .వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో . ప్రజాసంఘాల నాయకులు . సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల పై చివరకు ధర్మమే గెలిచింది



నంద్యాల మా ప్రతినిధి మే 19 విభారె న్యూస్ :-. పేదల సొంతింటి కలను నెరవేర్చినందుకు నేడు 3006 మంది లబ్ధిదారులకు రాండమైజేషన్ విధానం ద్వారా ఇళ్ల స్థలాల కేటాయింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా. పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా ఇల్లు లేని పేదలకు జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి వారి చిరకాల కోరికను నెరవేరుస్తున్నారు. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ బాషా లు మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, రాజకీయాలకు, ప్రాంతాలకు, కులమతాలకు, పార్టీలకు అతీతంగా రాండమైజేషన్ విధానంలో ఇళ్ల స్థలాలను కేటాయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు నంద్యాల నియోజకవర్గంలో ఇళ్లస్థలాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి , మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి విడత గా 3006 మంది అర్హులైన పేదవారికి ఇళ్లస్థలాలు కేటాయించడం జరుగుతుందని, వీరికి ఈ నెల 23వ తేదీ నుండి ఇళ్ల పట్టాలను అందించే ప్రక్రియను

### ---శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే

ప్రారంభించడం జరుగుతుందన్నారు. ..పేదలందరికీ ఇళ్ల స్థలాలను అందించాలన్న లక్ష్యంతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, అయితే ప్రతిపక్ష నాయకులు పేదలకు అందించే ఇళ్లస్థలాలకు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యలన్నారు. నంద్యాలలో స్థలాల కొరత ఉంటే మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి హయాంలో 150 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఆ స్థలాన్ని పేదలకు అందించేందుకు వైయస్సార్ పార్టీ సిద్ధం అయిందని అయితే ప్రతిపక్ష నాయకులు నేషనల్ గ్రీన్ ట్రిబునల్ కు వెళ్లి పర్యావరణానికి ప్రమాదం అంటూ ఫీల్ వేయడం జరిగిందన్నారు. ఈ కేసును ప్రభుత్వం, అధికారులు ఎంతో కృషి చేసి గెలవడం జరిగిందని తెలిపారు. పేదలకు మంచి చేసే వారి వైపు న్యాయం, ధర్మము ఉంటుందని నిరూపణ అయ్యింది అన్నారు. ప్రజల పక్షాన తీర్పురావడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించారని, చంద్రబాబు అధికారంలో ఉన్నప్పటికీ ఏ ఒక్క పేదలకు ఇళ్లస్థలాలను అందించిన పాపాన పోలేదన్నారు. వైయస్సార్ ప్రభుత్వం మంచి పని చేస్తే పేద ప్రజల గుండెల్లో నిలిచిపోతామన్న దురుద్దేశంతో, దుర్మార్గంగా టిడిపి నాయకులు వ్యవహ రిస్తున్నారన్నారు. పేదల ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేసి నేడు ఆ స్థలాలను కేటాయించేందుకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. మొదటి దశలో 3006 మందికి స్థలాలను కేటాయించడం జరుగుతుందని, అలాగే రెండవ దశలో 1209 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షా వలి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి, ఎంఆర్ఓ శ్రీనివాసులు దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి , బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, మీడియా ప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహా ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం కొరకు విరాళం అందజేసిన కర్నూలు వాస్తవ్యులు.

ఎమ్మిగనూరు (కౌతాళం) మే 19 విభారె న్యూస్.కౌతాళం మండలంలో వెలసిన శ్రీ ఈరన్న నరసింహ స్వామి దేవస్థానం రాజగోపురం కొరకు శుక్రవారం కర్నూలు వాస్తవ్యులు కె. నాగేంద్రప్రసాద్ వారు రు.2,00,000/- లు చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం,స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సూపర్డెంట్ జే కే మల్లికార్జున, దేవస్థాన సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మల్లయోధుల (రెజ్లర్లు) పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజూ భూషణ్ శరన్ సింగ్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య( ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ), ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ డి హెచ్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల డిమాండ్



కర్నూలు, మే 19విభారె న్యూస్ : ప్రపంచ నలుమూలల భారతదేశ కీర్తిని వ్యాపింపజేసిన భారతీయ మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి బ్రిజూ భూషణ్ శరన్ సింగ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజుల నుండి దేశ రాజధాని ఢిల్లీలో మహిళా మల్లయోధులు ఆందోళన చేస్తా ఉన్న వారి ఆందోళన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి బిజెపి ఎంపీ బ్రిజూ భూషణ్ శరన్ సింగ్ సభ్యత్వం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, డిహెచ్ పి ఎస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులు పంపి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నగర కార్యదర్శి వరలక్ష్మి ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్నాథం ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్లు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని మహిళలకి, మైనార్టీలకి, దళితులకి రక్షణ కరువైందని ఆయన మండిపడ్డారు భారతదేశాన్ని భరతమాత తో పోల్చి ఎన్నికల్లో లబ్ధి పొందే బిజెపి ప్రభుత్వం భారతదేశంలో మహిళలకు ఏమాత్రం విలువనివ్వకుండా మను ధర్మాన్ని అమలు చేస్తూ మహిళలను వంట ఇంటికే పరిమితం చేయాలని ఆలోచన ఉన్న బిజెపి పాలకులు అధికారంలో ఉన్నంతకాలం మహిళలకి రక్షణ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ,ఒకపక్క చిన్న పరువు నష్ట కేసుకే ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయించడమే కాకుండా పార్లమెంట్ ఎంపీ హౌస్ను ఖాళీ చేయించిన బిజెపి ప్రభుత్వం మన దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహిళ మల్ల యోధులు (రెజ్లర్లు) మా పైన లైంగిక వేధింపులు జరిగాయి మాకు న్యాయం చేయండి మహాప్రభు అని దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డులో ఆందోళన చేస్తా ఉంటే బిజెపి పార్టీ ఎంపీ బ్రిజూ భూషణ్ శరన్ సింగ్ కాపాడడం కోసం మల్ల యోధులు చేస్తున్న దీక్షను ఉక్కు పాదం తో అణిచివేయాలని బిజెపి చూస్తుందన్నారు మల్లయోధులకు మద్దతుగా బిజెపి ఎంపీ బ్రిజూ భూషణ్ శరన్ సింగ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా అతని వెంటనే అరెస్టు చేయాలని ఢిల్లీ నగరంలో మల్లయోధుల ఆందోళనకు మద్దతుగా దేశవ్యాప్తంగా కవులు కళాకారులు సెలబ్రెటీలు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు తెలియజేశారని దేశవ్యాప్తంగా ప్రజలు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారని నరేంద్ర మోడీ స్పందించి అలాంటి



కామందులపై చర్యలు తీసుకోకపోతే మాత్రం దేశవ్యాప్తంగా మహిళలు బిజెపి పాలకులను ఎక్కడ తిరగనివ్వరని వారు హెచ్చరించారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని పోస్ట్ బాక్స్ నందు ప్రధానమంత్రి కార్యాలయానికి పోస్ట్ కార్డు పంపించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకురాలు రేణుకమ్మ జ్యోతి నారాయణమ్మ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య నాయకులు చంటి శేషన్న కాసిం ఏఐఎస్ఎఫ్ నగర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190